నవశక్తి

Vol. 1, no. 12

(Mar. 2, 1938)

రాజమండ్రి, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 12

(Mar. 2, 1938)

Rājamaṇḍri, 1938

Record no. 682

NAVASAKTI అణా **Telugu Weekly**

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3-0-0 ప్రచురణ: ప్రతిబుధవారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య.

సంపుటం ౧. { రాజమండ్రి 2—3—38 } సంచిక ౧౨.

స్టాలిన్ సందేశం



"సోవియటు యూనియన్‌లో పెట్టుబడిదారుల ప్రాబల్యం అణచి సోషలిస్టు సమాజాన్ని స్థాపించాము. కాని బయట పరిస్థితులు అపాయకరంగా ఉన్నాయి. ధనికదేశాలు మళ్లా పెట్టుబడిదారీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి దాడి సలుపవచ్చును. సోవియట్ ప్రజలతో అంతర్జాతీయ కార్మికులు సంబంధంకల్గి యుండాలి. పెట్టుబడిదారీ దేశాలలోని కార్మిక వర్గాలతో గల సంబంధం కూడా బలపరచాలి. అట్టి ప్రమాదమే సంభవించితే సహాయం చేయాలి. సైనిక, వైమానిక బలం పెంపొందించి దాడి నెదుర్కోంటానికి ప్రజలు సంసిద్ధులు కావాలి"

ఆంధ్రరాష్ట్రములోని ప్రెస్ వర్కర్ల అవస్థలు

ఆంధ్రదేశములో ఏకొద్దిమంది ప్రెస్‌వర్కర్లకో, తప్ప, ఫ్యాక్టరీ ఆక్టులో వున్నకొద్దిపాటి సౌకర్యములో కూడా చాలామంది ప్రెస్‌వర్కర్లు అనుభవించలేక పోవుచున్నారు. చాలా ప్రెస్‌లు నివరుతో నడుపబడుట లేదు.

పనివారి సంఖ్య 20 మంది దాటుట లేదు. పట్టణములోను ఫ్యాక్టరీ ఆక్టు క్రిందకు వచ్చు పనివారి సంఖ్యకంటె మిగిలినవారి సంఖ్యయే చాలా అధికము. కనీసము వీరికి కూడా యీ ఫ్యాక్టరీ ఆక్టులో కొద్దిపాటి సౌకర్యము లైనను వర్తింపునట్లు చేయవలెనని మా ప్రెస్‌వర్కర్ల యూనియన్ వారు చాలా అందోళన జరిపినారు. కాని, కాంగ్రెసు మంత్రుల కనికరము ఇంకను వర్తించలేదు. ఫ్యాక్టరీ ఆక్టు క్రిందకు వచ్చు ప్రెస్‌లలో కూడ గవర్నమెంటు ఆక్టులు ఖచ్చితముగా అమలు జరుపుట లేదు. తెనాలిలో ఎలక్ట్రిక్ పవరుతో నడుపబడుచున్నను 19మందికి మించకుండునట్లు చూడబడినది. ఫ్యాక్టరీ ఆక్టునైనను అములు జరుపుటకు యజమానులు తమ ప్రతిభలకు వల్లడి చేయుచున్నారు. 1938 డిశంబరు నెలలో బెజవాడ కామేశ్వర అండ్ కోలో ఒక రాజుల మర్రవాడి చెయ్యి క్రెడిల్‌లో పడినది. అతని చెయ్యినయము నగుటకు యజమానులు ఎట్టివైద్యము చెయ్యలేదు. ఫ్యాక్టరీ ఆక్టు యీ ప్రెస్‌కు వర్తించదు. ఆసుపత్రివానికి బండి యొక్క యింటికి పోవుటకు కూడా రెండు అణాలు కూడా యివ్వలేదు. తరువాత చెయ్యివాచి, వారంరోజులలో ఆవ్యాధితో మృతి నొందెను. తరువాత మందుకొఱకు యిచ్చిన ఒకరూపాయ కూడా జీతములో మినహాయించిరి.

"సయ్యద్" నబీ అను కుర్రవాడిని 15 సంగులు బాలుడు క్రెడిల్ వేయుటకు, కంపోజుచేయుటకు కలిపి కొద్ది జీతముమీద పనిలో ప్రవేశింపజెట్టినారు. ఆ తేదీనే అతని చెయ్యిక్రెడిల్ వేయుచున్నప్పుడు ఆ "క్రెడిల్" పడి ప్రెస్సు నలిగినది. ఇతని కూడా ప్రెస్‌యజమానులు ఏవిధమైన ధనసహాయంలేదు. యుక్తవయస్సు రానివారిని పనిలో ప్రవేశపెట్టుకొని వారికి హాని కల్గినప్పుడు ఏవిధమైన వైద్యసహాయము చేయుట లేదు. ఏవిధమైన చట్టము యీ చిన్న ప్రెస్‌లకు వర్తించదు. యీవిధమైన హానికరములగు విషయములు జరుగుచున్నవి. యీ యిబ్బందులు తొలగుటకు కాంగ్రెస్ మంత్రులు తగిన శ్రద్ధతీసుకొనెదరని ఆశించుచున్నాము.

పి. వెంకటేశ్వర్లు
కార్యదర్శి.

బెజవాడప్రెస్‌వర్కర్స్ యూనియను

కామేశ్వర్ అండుకో ప్రెస్‌లో పనిచేయుచున్న "సయ్యద్ నబీ" సాహెబు 15 సంవత్సరములు వయస్సు యువకుని చెయ్యి క్రెడిల్‌లో నలిగిపోయినందుకు అతనికి సానుభూతి తెలియజేయుచు వైద్యసహాయమైనా అతనికి ఏవిధమైన ధనసహాయము చేయనందున యజమానుల చర్యను నిరసించుచున్నారు.

కాంగ్రెస్ మంత్రులు గవర్నమెంటు ప్రెస్ వర్కర్స్‌యూనియన్‌ని గుర్తించినందుకు యీసభవారు అభినందించుచూ ప్రతిప్రెస్ వర్కర్స్ యూనియన్ యజమానును గుర్తించినట్లు చేసి, గవర్నమెంటు ప్రెస్‌లలో కార్మికులు అనుభవించుచున్న కనీసపు సౌకర్యములు ప్రతిప్రెస్ కార్మికుకు పొందునట్లు వెంటనే శాసనములు జేయవలసినదిగా యీసభవారు కోరుచున్నారు.

అచ్చుపనివారల సంఘము.

బందరు

1938 సంగ రము ఫిబ్రవరి 12 వ తారీఖున సాయంత్రం గం 6.30 లకు అచ్చు పనివారల సంఘసభ్యుల సాధారణ సమావేశము యీ సంఘ కార్యాలయమందు జరుపబడి యీదిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింప బడినవి.

తీర్మానములు

1. అచ్చుఆఫీసుల యజమానులను బందరు అచ్చుపనివారల సంఘమును గుర్తించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.
2. ప్రతినెలలో 7 వ తేదీలోగా జీతములు క్రమముగ తప్పక యిప్పించవలెననిగా కోరుచున్నాము.
3. అత్యంత అవుసరము కలిగినపుడు ఉపయోగించుకొనుటకై సంగ మునకు 15 (పదిహేనురోజులు) జీతముమీద శెలవు యిప్పించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.
4. బందరు హిందూకాలేజీ విద్యార్థులు తమ కనీసపు హక్కులకై సమ్మె చేసి వాటిని పొందినందులకు వారిని అభినందించుచున్నారు.

అయినవోలు వెంకటచలపతిరావు
ప్రెసిడెంటు.

యిల్లూరి తాతయ్య
శెక్రటరీ.

పెద్దాపురం

శిల్కు చేనేత సమ్మె

రావర్తిలో సత్యాగ్రహం

పెద్దాపురం శిల్కుసమ్మె 25 దినములు సాగిన తర్వాత కార్యనిర్వాహక వర్గమువారు. తీవ్రముగా ఆలోచించి ఆరు మాసములవరకు యీసమ్మెను జర్గించుటకుగాను తీర్మానముచేసి అమలుజర్పుచుండిరి. యీసమ్మె యందుండిన 32 గ్రామములలో వక్క రావర్తి గ్రామమునందు మాత్రము స్వల్ప సంఖ్యాకులు వ్యతిరేకము చూపించిరి. ది 19 తేది రాత్రి వుప్పాడలో సమ్మె సంబంధమైన, పెద్ద బహిరంగ సభ గావించి. రావర్తి గ్రామమునందు సత్యాగ్రహము జర్పుటకుగాను నిశ్చయించిరి. వుప్పాడ, కొత్తపల్లి, చామర్లకోట, పెద్దాపురం మున్నగు గ్రామములనుండి సుమారు 500 మంది చేనేతపనివారు ఆ యా గ్రామములనుండి చేనేత గీతములతో చేనేత యాత్ర బయలుదేరిరి. ది 20 తేదీ అనగా ఆదివారము తెల్లవారునప్పటికి చేనేత యాత్రికులందరు రావర్తి చేరి ముఖ్యమైన కడుపు కొనక సత్యాగ్రహం ప్రారంభించిరి. సాయంకాలము 5 గంటలవరకు వీధిలో తీవ్రముగా కాయుచున్న ఎండవేడిమినిచూడక, వుద్రేకంతో ఆహారపానీయములు లేకుండా, చాలావుత్సాహంతో కాలక్షేపము చేయుచుండిరి. వీరి అనుకూలతై నా బాయటు సిద్ధముగానుండిరే గాని సత్యాగ్రహ రక్ష విడువని గ్రామవాసులు తెలుసుకుని రాజీకివచ్చి యుండిరి. చేనేత సంఘంవారి వుత్తరవుప్రకారం 32 గ్రామములవలె తాముకూడా నడుచుకొనుటకుగాను వప్పుకున్నారు. అనంతరము, సత్యాగ్రహం చాలింపబడెను. వుప్పాడ గ్రామవాసులు సత్యాగ్రహులకు నిండుగా తెచ్చిన ధాన్యాములతో వంటచేసి సత్యాగ్రహులకు చక్కగా ఆతిథ్యమిచ్చిరి. రాత్రి సుమారు 8 గంటలకు రావర్తి గ్రామంలో బహు జోరుగా ఆడంబరముగ బహిరంగసభ జరుపబడెను. ఆ సభకు గ్రామములో స్త్రీలు, పురుషులు, ఆబాల వృద్ధులు వచ్చియుండిరి. 2 రెండుగంటలు సేపు శ్రీయుత. సం దెం వెంకట్రాములుగారు. సత్యాగ్రహుల కర్తవ్యములగురించి ఆరుమాసములవరకు యీ శిల్కుసమ్మెలో జర్గవలసిన విధానముల గురించియు వుపన్యసించిరి. అనంతరము గ్రామవాసులు ది 21 తేది అనగా యీ రోజుననే సత్యాగ్రహులకు 500 మంది చేనేత పనివారలకు విందుచేసి, తమకు, శిల్కుసమ్మె యందుగల భక్తిని వెలువరించవలెనని కోరిరి. అందుచేత, సత్యాగ్రహులందరు రావర్తియందు ఇందు నిమిత్తం వున్నారు ది 21 తేదీని విందారగించియే యే గ్రామములవారు ఆ యా గ్రామములకు, జయజయ ధ్వనులతో వెళ్ళిరి.

ఇట్లు
ఆనం విశ్వనాథం
కార్యదర్శి.

సోషలిస్టుల ఐకమత్యమే నేటి ప్రధాన కర్తవ్యం

సయ్యద్ జహీర్ అల్లాబాదు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సభ్యుడు. ఒకప్పుడు రాజద్రోహంక్రింద నేరం మోపితే అల్లాబాదు హైకోర్టు జడ్జి పదవి చేసిన తనతండ్రి హామీ నిచ్చాడు. కాని జహీర్ తండ్రి హామీకి తాను బాధ్యుణ్ణి కాదని విచారించి శిక్షించబున్నాడు.

వివిధ సోషలిస్టుల ఐకమత్యావశ్యకతను గురించి చెప్పే వీరి వ్యాసం మాకు ఇంగ్లీషులో పంపబడింది. దాని అనువాదాన్ని ప్రకటించుటకు సంతసించుచున్నాము.

ప్రజాస్వామ్య ప్రవాహం పరుగెత్తుతోంది. వందలకొలది, వేలకొలది కాంగ్రెస్‌లో చేరారు. కొత్త కాంగ్రెస్ కమిటీలు వేలకొలది దేశంలో మూల మూలలా స్థాపించబడినాయి. సంస్థానాల ప్రజలలో కూడ చైతన్యం వృద్ధి పొందిన చిహ్నాలు కన్పించుతున్నాయి. అనేక మంది రైతులు హాజరయిన రైతు సభలెన్నో కాంగ్రెస్ కిసాన్ సంఘాల ఆధిపత్యం క్రింద జరిగినయి. కిసాన్ రైతు సభలు, రైతు ఉత్సవాలు దారిద్ర్యంతో నిండిన పల్లెలలో దేశమంతటా జరిగాయి. ప్రతిచోటా రైతు సంఘాలు ఏర్పడ్డాయి.

పారిశ్రామిక కార్మికులలో గాఢమైన ఉద్వేగం బయలుదేరింది. పారిశ్రామిక కేంద్రాలన్నిటిలోనూ సమ్మెలు వ్యాపించాయి. సమ్మెలకు వారి సామాన్య హక్కులు కూడ నిరోధించడమే కారణం. ఇంతవరకూ సంఘటితం కాని ప్రదేశాలలో కూడ ట్రేడ్ యూనియన్‌లు పుట్టినాయి.

ఇక విద్యార్థి సంఘాలు విరివిగా వ్యాపించినయి. ఒక అఖిల భారత సంఘంగాకూడ ఏర్పడింది. రాజకీయఖైదీల విడుదలచేయాలన్న ఆందోళనలో ప్రధాన భాగం తీసుకొన్నారు విద్యార్థులు.

ఈ మహా ప్రజా ఉద్వేగాన్ని ఒక బలయుతమైన సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమంగా మార్చవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. హిందూదేశంలోని పరిస్థితులు, ఇతర ప్రపంచ పరిస్థితులు, హిందూదేశ ప్రజల విప్లవశక్తిని త్వరితగతిని బలపఱచడానికి అనుకూలంగా ఉన్నాయి. నిరుద్యోగాన్ని, దారిద్ర్యాన్ని పరిష్కరించలేని సామ్రాజ్యవాదపు అసమర్థత హిందూదేశ ప్రజల్ని సామ్రాజ్య వ్యతిరేక పోరాటవైపుకు మరల్చుతుంది. తమ బాధల్ని వదల్చుకోలేని పట్టణం లోని బీదలు; కార్మికులు కర్షకులు; మధ్య తరగతివారు; అందరూ ఆ సామ్రాజ్య వ్యతిరేక పోరాటం వంకే చూస్తున్నారు. యూరోపియన్, జపాను దేశాల ఫేసిజం వల్ల బ్రిటన్ బాధపడుతుంది. హిట్లర్ ముసులోనీలు బ్రిటిష్ వలసదేశాలకు ముప్పు తెచ్చేటట్లు బెదరించుతున్నారు. ప్రాచ్యభాగంలో జపాన్ బ్రిటన్‌హక్కుల దిగమ్రింగేటట్లు బెదరించు తుంది. ప్రపంచ యుద్ధ భయం బ్రిటిష్ సామ్రాజ్య వాద్యాన్ని బలహీన పరుచుతున్నది. ప్రస్తుత పరిస్థితుల అవకాశం తీసుకొని, బ్రిటన్‌కు విరుద్ధమగు జాతీయ పోరాటాన్ని వృద్ధిచేసే బాధ్యత ఒక్క తీవ్ర వాదపక్షమే నిర్వర్తించగలదు. ప్రజా సామాన్యం యొక్క పోరాటశక్తినీ, సంఘటనాన్నీ, బలాన్నీ సామ్రాజ్య వ్యతిరేక చైతన్యాన్నీ, వారి దైనందిన కష్టాల్ని పోగొట్టడానికి యత్నించడంలో వృద్ధిపరచి; సామాన్య పౌరసత్వ ఆర్థిక హక్కులకోసరం చేసే చిన్న చిన్న పోరాటాల ద్వారా లక్షలకొలది పీడిత జనసామాన్యాన్ని సామ్రాజ్య శత్రువులతో యుద్ధం చేయడానికి ఉద్రేకపరచాలని అర్థం చేసుకొన్న సోషలిస్టు తీవ్రపక్షమే ఈపని చేయగల్గుతుంది. ఈ నూతన చైతన్యం, సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమం అంటే ఫలానా విధమని అభిప్రాయపడటం సోషలిస్టు ప్రచారం విధానాలు దేశంలో ప్రాకడం వల్లనే.

తీవ్రవాదులలో ఐకమత్యం లేదు. అందువల్లనే, విదేశ ప్రభుత్వాధికారానికి వ్యతిరేకంగా జాతీయ విప్లవ పోరాటం త్వరగా పెంపొందడం లేదు. సామ్రాజ్య వాదంతో సహకారం చేయా లనుకొన్న వారి బలం వృద్ధి అవుతున్నది. ప్రజా సామాన్యం యొక్క ఆందోళన లన్నీ మన కాంగ్రెసులోని రాజీగోరు పెద్దలు వృద్ధి పరచడానికి బదులు నిరుత్సాహ పరుస్తున్నారు.

కరాచీ ఫండమెంటల్ హక్కులు ఎన్నికల ప్రణాళిక, కాంగ్రెస్ యొక్క వ్యవసాయక తీర్మానం, వార్ధా తీర్మానం, కనీసపు కోర్కెలమీద ప్రజాసామాన్యాన్ని సంఘటనపరచవచ్చు నని, వారి పోరాటానికి సంయుక్త సంఘంగా కాంగ్రెస్ ఉంటుంది అని తెలియ జేస్తున్నాయి. కాని ఈ ప్రజాసామాన్య పోరాటాన్ని కాంగ్రెస్‌లోని ఒకపక్షం గట్టిగా నిరుత్సాహ పరుచుతున్నది. మంత్రులు తమ కాంగ్రెస్ కార్యక్రమాన్ని పూర్తి చేసే ప్రయత్నం, బయట ప్రజాసామాన్యంతో కలిపినపుడే పూర్తి అవుతుంది. కరాచీ ఫండమెంటల్ తీర్మానాలు, లక్నో—ఫైజ్‌పూర్‌లలోని వ్యవసాయక తీర్మానం, రైతుల సామాన్య హక్కులను విశదీకరించడంచేత, హిందూదేశ సామాన్యం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిశ్చిత రూపాన్ని ఇచ్చాము. కాంగ్రెస్‌కూ కాంగ్రెస్ మంత్రులకూ ఈ కార్యక్రమం నిర్వర్తించడానికి ఒత్తిడితెచ్చారు ప్రజలు. ఆలిండియా కిసాన్‌సభ అధ్వర్యాన రైతు సంఘాలు, ఆలిండియా ట్రేడ్‌యూనియన్ ఆధిపత్యం క్రింద కార్మికులు స్టూడెంట్సు ఫెడరేషన్ విద్యార్థులూ, విదేశ సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా, జాతీయ సంయుక్త పోరాటానికి బలమూ దృఢత్వమూ తీసుకవస్తున్నారు.

సయ్యద్ జహీర్

ప్రజా పోరాటం యొక్క వివిధశక్తులను (ఫ్రంట్సు) కలపడానికి, చైతన్యం కలగచేయడానికి; తగిన దారి చూపించడానికి ఒక్క కాంగ్రెస్ సోషలిస్టుపార్టీయే తగినది.

అందుచే సోషలిస్టు లందరూ కాం. సో. పార్టీని బలపరచాలి. వృద్ధిపరచాలి. దీనికి తగిన ఆధారం ఉంది. పార్టీయొక్క శిక్షణ, కార్యక్రమానికి లోబడితే కార్మిక వర్గంలోనుంచి ఉద్భవించిన మార్క్సిస్టు పక్షీయులకు కూడా సోషలిస్టు పార్టీలో స్థానం ఉండాలి. 1934 లో దానిపుట్టుక నుండీ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీయొక్క అభివృద్ధి—వారు పార్టీ కట్టుబాట్లకు లోబడితే—కార్మికవర్గమును—చేరుటకు చేసిన ప్రయత్నమే. ఫైజ్‌పూర్ థీసిస్ "కార్మికవర్గం పురోభాగమందు (Vamguard) లేనిదే స్వాతంత్ర్యంకొరకు హిందూదేశ ప్రజాసామాన్యం చేసే పోరాటం తమ ఆశయాన్ని పొందలేదు." అని తేటతెల్లంగా తెలిపింది.

కాం. సో. పార్టీ మార్క్సియన్, సోషలిజంను, తనపునాదిగా ఒప్పుకొన్నది. ఈ విధంగా సిద్ధాంతరీత్యా అయినా ఫైజుపూర్‌లో గట్టి పునాది ఏర్పడింది. కాబట్టి నేడు శిక్షణ కర్తవ్యం ఆ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడం. నేషనల్ కాంగ్రెసులో మన ముఖ్య సోషలిస్టు ధోరణులు (పక్షాలు) కలపడం ముఖ్యం. సిద్ధాంత రీత్యా ఫైజ్‌పూర్ థీసిస్‌తో ఐకమత్యం కలిసింది. ఆచరణలో ఐకమత్యం నేడు కావాలి. ఆ ఐకమత్యము ఒక్కటే కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని—హిందూదేశ మార్క్సిస్టు బహిరంగ కార్మికపక్షంగా—చేయగలదు. కొంతమందికి మార్క్సిస్టులను కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలోనికి రానీయకూడదను ధోరణి ఉన్నంతవరకు ఫైజ్‌పూరు సిద్ధాంత ప్రకారం జాతీయ పోరాటంలో కార్మికవర్గం నాయకత్వం వహించాలన్న కర్తవ్యం పూర్తి గాకుండానే నిలిచిపోతుంది. ఈ సోషలిస్టు శక్తుల ఐకమత్యానికి వ్యతిరేకించేవారు, కాంగ్రెసులో సోషలిస్టుపార్టీయే ఉండరాదను యం. యన్. రాయ్‌పోటివారునూ సామ్రాజ్యవ్యతిరేక సంయుక్త జాతీయ పోరాట అభివృద్ధికి అడ్డుదగులుతున్నారు. పార్టీయొక్క కార్యక్రమం శిక్షణకర్తవ్యాల పునాదిమీద, సోషలిస్టు లందరూ కలిసి ఒక పార్టీగా ఏర్పడితే తప్ప హిందూదేశంలో పూర్ణంగా వ్యాపించిన, మంచి శిక్షణ గల బలమైన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కాజాలదు. కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ మెకానికల్‌గా నిర్మించడానికి వీలులేదు. ప్రజాసామాన్యంలో పనిచేయడంద్వారా-ఎంత చిన్నదైనా సరే ప్రజాపోరాటాన్ని నడుపుటద్వారా—ప్రజాపోరాటంలో పాల్గొనడంద్వారా మాత్రమే సోషలిస్టుపార్టీ బాగా నిర్మింపబడగలదు.

పై కర్తవ్యాలన్నీ నిర్వహించాలంటే సంఘటిత సంయుక్త సోషలిస్టుపార్టీ—అంటే తీవ్రవాదపక్షం— తప్ప మరేదీ చేయలేదు. సంఘటిత సోషలిస్టుపార్టీ, సంయుక్తజాతీయ సంఘటన (యునైటెడ్ నేషనల్ ఫ్రంటు) ను భగ్నపరుస్తుందని కొంద రాయి దాడి సలుపుచున్నారు. కాంగ్రెస్ సోషలిస్టుపార్టీయే యునైటెడ్ ఫ్రంటును నిర్మించడానికి సాధనం అని మా సమాధానం. సంఘటితులయిన సోషలిస్టులుతప్ప మరెవరు ప్రజాసామాన్యాన్ని పోరాటానికి ప్రోవుచేయగలరు? ప్రైమరీ కాంగ్రెస్ కమిటీలను, కిసాన్ సభలను, ట్రేడ్‌యూనియనులను, విద్యోగులను, విద్యార్థిసంఘాలను, సంఘటిత సోషలిస్టు పక్షం తప్ప మరెవరు నిర్మించగలరు? నేడు వాస్తవిక ఆవరణలో ఇది తనపదటంలేదా? సోషలిస్టు లందరిలోనూ ఎక్కువ సంబంధమూ, ఎక్కువ ఐకమత్యమూ, ఆచరణ తీసుకవస్తే ప్రజాసామాన్య ఐకమత్యం, మన పోరాట బలాన్ని, శక్తిని రెండు రెట్లు పెంపొందించదా?

★ ప్రపంచ విముక్తికి విప్లవమే దారి ★

మానవ ప్రపంచంలో అభివృద్ధి కావాలంటే మార్పు కావాలి: అది అతి తీవ్రమైన దయి వుండాలి. ఆ దెబ్బతో ప్రాచీన సాంఘిక విధానాలు, కట్టుబాట్లు, అభ్యాసాలు, అలవాట్లు, తలక్రిందులై పోవాలి. రాజకీయ యంత్రం తిరిగి, ఆధునిక విజ్ఞానులతో, నేటి మెకానిక్సుతో, ప్రజల అనంతమైన సహాయంతో, నిర్మించాలి. ప్రాతవాటిలో, ఆధునిక పరిస్థితులకు సరిపోతే, దుమటలకు తగివుంటే ప్రజాబాహుళ్యానికి నష్టం కలిగించకుంటా వుంటే, కొన్ని రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విషయాలేవన్నా వుంటే గమనించవచ్చు. ఇందులో కొంపేమీమునగదు. మానవసమాజపు టభివృద్ధికై, ఆధునిక విజ్ఞానులు, యువకులు మార్పు కోసం తీవ్రంగా, అహర్నిశలూ, అష్టకష్టాలు పడుతూంటే, సనాతనులు, ఛాందసులు, అభివృద్ధి నిరోధకులు, స్వలాభేచ్ఛాపరులు, స్వార్థపరులు, వారికి వ్యతిరేకంగా, ప్రతికూలంగా అనేకమంది పని చేస్తారు. శక్తికొలది పాటుపడతారు. వీరంతా ఆ ప్రాచీన సాంఘిక విధానాన్ని, ఆ రాజకీయ కుళ్ళు యంత్రాన్ని గబ్బిలాలవలె పట్టుకొని తలక్రిందుగా వేళ్లాడుతారు. మానవ తత్వ ప్రబోధకులను ఏవిధంగానూ పైకి రానివ్వరు — వాళ్ళ సుహృద్భావాలకు, సుప్రసిద్ధ వుద్దేశాలకు, ఆదర్శాలకు, అభిప్రాయాలకు పెడర్థం చెప్పి, వీరంతా పెడమార్గాన పోతున్నారని, దుర్మార్గులని, దుష్టులని, సంఘద్రోహులని, ప్రాచీన మహోద్దేశాలకు, ఆచారాలకు ప్రతికూలురని, సంఘాన్ని విప్లవాగ్నిలోకి త్రోసేసి ధ్వంసంచేసేస్తారని, విప్లవకారులని.... యింకా ఏవేవో చెప్పి అమాయకప్రజల బుర్రలో గంగు నెత్తిస్తారు: యిటువంటి తప్పుడు ప్రచారానికి, ప్రత్యేకంగా సంస్థలను స్థాపిస్తారు. ఆంగ్లప్రభుత్వము బోల్షివిక్ ప్రచారాన్ని అరికట్టడానికని మధ్యఆసియా కాష్‌గర్‌లో రేడియో స్టేషన్ నిర్మించారు. ఇండియా విషయం చూడరాదు :—అనేక పాట్లు పడతారు. కాని సమాజ సంస్కరణవాదులు నిదానంగా, నెమ్మదిగా, క్రమంగా, తమ శక్తిని పెంపొందింపుకుంటారు: మార్పు తప్పకుండా వస్తుంది—దీన్ని మార్పనండి: తీవ్రమార్పనండి: సంఘ నాశనమనండి: వినాశన మనండి: సంఘద్రోహ మనండి: విద్రోహ మనండి: విప్లవ మనండి: మహావిప్లవ మనండి: రివొల్యూషననండి: ఏమన్నాసరే, సమాజం బాగుపడుతుంది: అభివృద్ధి చెందుతుంది. ఇది నిస్సంశయం; చరిత్రానుభవం.

19వ శతాబ్దంలో యూరపున ప్రజాస్వామ్యోద్దేశాలు వ్యాపింపసాగాయి. ప్రజాబాహుళ్యంలో నూతన కళ, శోభ, కాంతి, కనిపించాయి. అధికార వర్గాలవారి కండ్లు మిరుమిట్లు గొలిపేయి: వారికి చాలా కష్టంగా వుంది. కడుపుమంట ఎక్కువయింది. వాళ్ళ అధికారాలు పోతాయని, ఆటలు సాగవని, దర్జాకులోటవి దమ్మిడీకి మారవని, భయం పుట్టింది: హడ లెక్కువయింది. ప్రజా వుద్యమాన్ని, ప్రజాస్వామ్యోద్దేశాలను, అణగగొట్టడానికి, అరికట్టటానికి, సామ దాన భేద దండోపాయాలన్నీ వుపయోగించారు: సమాజ సంస్కరణ వాదులను బంధించారు: బాధించారు: బహిష్కరించారు: బలవంతంగా చంపేరు: బ్రహ్మాండంగా గోరంతలు కొండంతలుగా చేసి, తమ పత్రికలలో దుమ్మెత్తిపోశారు. కాని వారి ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయి. కాలవాహిని కెవ రెదురీదగలరు?

ఇంగ్లాండు పరిపాలక వర్గంకూడ నలుగురితోపాటు నారాయణా— కులంతోపాటు గోవిందా యని గానం చేసింది: అనుగుణ్యంగా అభినయనం మొదలుపెట్టింది. ఇంగ్లీషు పరిపాలకవర్గంవారు పట్టి సనాతనులు: ఛాందసబృందం. నూతనభావాలన్నా నూతనోద్దేశాలన్నా గిట్టవు. కారణం? ఆంగ్లసామాన్య ప్రజకూడా అధికారం పంచిపెట్టమంటారని, భారతదేశాన్నుంచి తెచ్చిన దోసిడిలో పాలు కావాలంటారని, తమ స్వప్రయోజనాలకు నీళ్లువొదలాలని. భయం: ఆంగ్ల సామాన్యప్రజ— కార్మికులు— కర్షకులు అన్నిచోట్లవలెనే దుర్భర దారిద్ర్యం అనుభవించారు: అనుభవిస్తున్నారు. వారికి విమోచనగలిగే మార్గం కనిపించలా. వారు తమ దీనస్థితికి కారణం పూర్వజన్మ సుకృత ఫలం అని, కర్మని, రాత యని, అంతా దైవకృతమని అనుకొనేవారు. గుడ్డి ప్రజ!! కర్షకులు తాము యిదివరలో పాపాలు చేశామని, ఫలితంగా కష్టము లనుభవించటానికి యీజన్మలో యీ స్థితి పట్టిందని, యిప్పుడు పుణ్యంచేసికొంటే యిక ముందు సర్వసౌఖ్యాలు— మహాపుణ్యాత్ములయితే రంభాసంభోగం కూడ: స్వర్గంలో కెళ్ళినా యింకా సంభోగాలే!!— అనుభవించవచ్చునని నమ్మిక. కర్మవల్ల హీనస్థితి వచ్చిందని, కర్మవల్లే వర్షాలు రావటంలేదని, కర్మవల్లే తిండి దొరకటంలేదని, డబ్బు చేతులో ఆడటంలేదని భ్రమ. అందుచే ఎందుకొచ్చిన బ్రతుకులే— నాలుగు కాలాలు కళ్ల మూసుకుంటే. అంతా తెల్లవారిపోతుం దని నిరాశాపూరితులై జీవితాన్ని యీడ్చుకుంటూ పోయేవారు. కాని పాపిష్ట సమాజపు ఆర్థిక విధానమని ఎరుగరు. అమాయకపు ప్రజ!! కార్మికులకు మరో వింతదారి తట్టింది. వారంతా యజమానులవద్ద పనిలో నిమగ్నులయివుండేవారు. ఎండ యనక వాన యనక, రేయనక, పవలనక, చెమటోడ్చి కష్టిస్తూవుండేవారు కాని తిండి దొరకదు: కట్ట గుడ్డ దొరకదు!! వాళ్ళ స్థితి వారికే ఆశ్చర్యం కలిగించింది. ఏదో గుటుస్తూ వుండేవారు. కొంతకాలం గడచింది.....వారిలో హేతుతత్వ చిహ్నాలు కనిపించాయి. "మనం పొద్దల్లా మిల్లులో చస్తాం. మనకీ చింకిగుడ్డలే: మహాప్రాసాదాలన్నీ మనమే కడతాం. మనకీ గుడిసెలే: పగలల్లా ఆటబొమ్మలు చేస్తాం. మనపిల్లలకు దొరకవే: ఆహారపదార్థాలన్నీ చేసి డబ్బాలో కెక్కిస్తాం మనకు వొక డబ్బా దొరకదే: ఎంత కష్టపడ్డా జీవనం గడవదే: చేతిలోకి దమ్మిడీ రాదే" అనటు కిటుకేదో వుంది. దాన్ని పట్టుకోవాలనుకొన్నారు. కొంతకాలం గడిచింది ....హేతువాదం బలిసింది. వాళ్ళంతా అలా కూపోటం ఎందుకు: మనం రాత్రి పగలు చావటం ఎందుకు: వాళ్లు దిట్టంగా మెక్కటంఏం: మనం ఆకలిబొక్కలతో కృశించటం ఏం: మనం కష్టపడటం ఏం: [illegible] హాయిగావుండి తినటం ఏం: అని [illegible] పెరిగింది. [illegible] డబ్బు సంపాదించాలనుకొన్నారు.— యజమానులకు కూలిడబ్బులు ఎక్కువచేయమన్నారు-వాళ్ళు నిరాకరించారు....వీళ్ల పని మానేశారు.... క్రొత్త [illegible] చేయటానికి రాసాగేరు— వాళ్ల నిరోధి[illegible] గేరు.... యజమానులు [illegible] లయ్యారు.... పోలీసువారిని [illegible] తుపాకులు పేలాయి. కార్మికులు కొందరు చచ్చారు—కొందరు పారిపోయారు— కొందరు దెబ్బలు తిన్నారు-ప్రభుత్వంతో మొరపెట్టుకున్నారు— మీదే తప్పు పొండి 'పనిలో చేరండి' అన్నారు— యజమానులు నిరాకరించారు— మరోఫ్యాక్టరీలకోకి వెళ్ళారు— వారు పొమ్మన్నారు.... ప్రభుత్వం. యజమానులంతా వొకటే అని పాఠం నేర్చుకొన్నారు ... కూలోళ్ళంతా వొకటవాలనుకొన్నారు.... ప్రబోధం మొదలుపెట్టారు. యజమానుల్లాగానే వీరూ సంఘాలు స్థాపించుకొన్నారు....అంతా కట్టుగా వున్నారు. వూరకే ప్రభుత్వం వాళ్ళపైదండెత్తి అక్రమ సంఘాలని నిషేధించసాగారు.... కార్మికులంతా అర్ధరాత్రి సమావేశాలకు హాజరయేవారు— తమ విముక్తి ధ్యేయం నెరవేర్చాలని పంతం పట్టేవారు— దానిలో వొక్కొక్కప్పుడు సి. ఐ. డి. లకు దొరికేవారు— బాధలు పడేవారు—జైలువాసం అనుభవించేవారు— యింతవరకు వాళ్లు చేసినపని ఫలిస్తుందా యని అపనమ్మకం వుండేది.... ప్రభుత్వ ధనాధికార్ల వత్తిడి చూస్తే అది సరియైన మార్గమని బోధ పడింది:.... కష్టపడేవాళ్ళంతా తగినట్లు జీవించాలని—దోపిడి అరికట్టాలని వాళ్ళ మహోద్దేశాలు— దాని కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు— ప్రతిశక్తులూ పని చేస్తున్నాయి— యిదంతా 'సోషలిస్టు' తత్వంలోకి దిగింది— విప్లవశక్తులూ— ప్రతిశక్తులూ— పని చేస్తావున్నాయి. విజయం? ఎప్పటికైన విప్లవశక్తులకే: ఇది అనివార్యం; చరిత్రానుభవం.

ఎ. సర్వేశ్వరరావు

★ కాంగ్రెస్ కబుర్లు ★

మా ప్రత్యేక ప్రతినిధి

బుల్లాభాయిగారి బూకరింపు

ఫెడరేషను తీర్మానంమీద చర్చను జరుపుతూ బుల్లాభాయిగారు సోషలిస్టులపై కొన్నిరాళ్ల విసరేరు. మసానీ తెచ్చిన సవరణపై మాట్లాడుతూ, "సోషలిస్టులు ప్రతీ తీర్మానానికి యేదో కొంత చేరిస్తేనేగాని బాగుండదు" అనే అధమ భావపిశాచానికి లోనగుతున్నారని గేలి చేశారు. "నేను కూడా యేదో కొన్ని మాటలు చేర్చకపోతే ప్రజా స్మృతిలో నేను వాడు ఒక్కడే అయిపోతాం" అనే భావం సోషలిస్టులను పీడించుకు తింటోందని ఎత్తిపొడిచారు. అంతటితో ఆగలేదు. ఫెడరేషను మనపై రుద్దితే ప్రత్యక్ష పోరాటం సాగించాలని కమలాదేవి పెట్టిన సవరణను ఆక్షేపిస్తూ "ప్రత్యక్ష పోరాటాన్ని గూర్చి వర్కింగుకమిటీకి పూర్తిగా తెలుసునని నిన్ను అధికంగా మాట్లాడేవారు క్రియ వచ్చినప్పుడు ఏమి చేయ"రనిన్ని ఎత్తిపొడిచారు. ప్రత్యక్ష ప్రజాపోరాటంలో ఆరితేరిన జవహరులాలునెహ్రూ యిదే సవరణను ఆక్షేపిస్తూ మాట్లాడిన మాటలలోని మర్యాద బుల్లాభాయిగారి మాటలలోని మరుసుతనం చూస్తే బుల్లాభాయిగారి ఎత్తిపొడుపు నా కర్థమైనది. స్వదేశీ సంస్థానాల ప్రభువుల హక్కులను వెనుక మైసూరులో నిండుసభలో సమర్థించి సంస్థాన ప్రజల నిందకు గురియైన బుల్లాభాయి, సత్యమూర్తితో చేరి వైస్రాయి చైనాకు భారతీయ సైన్యాలను పంపుటను సమర్థించి జవహరులాల్ చేతను, శరత్ బోసుచేతను చీవాట్లు తిన్న యీ పెద్ద మనిషి తగుదునమ్మా యని యెప్పుడునూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రథమ పంక్తిని నిలబడి బొంబాయిలో మానసంరక్షణార్థము పోలీసు సార్జెంటును చకాంగుడిని తినిపించిన వీరనారీశిరోమణిపై యీ స్వదేశీ ప్రభు పక్షపాతి యేదో అవాకులు చవాకులు పల్కినప్పుడు నవ్వువచ్చింది. నెహ్రూ సౌమ్యంగా మాట్లాడడం బుల్లాభాయి గద్దించడం—సరిగ్గా ఆయన చెప్పిన సూత్రం "అధికప్రసంగం చేసేవాళ్లు ఆక్షేపని చేసేవారు కారని" అక్షరాల నిజమని తేలిపోయింది.

వల్లభాయిగారి చిందులు.

ఇక మంత్రుల రాజీనామా తీర్మానంమీద వల్లభాయిగారు త్రొక్కినారు చిందులు. "బ్రిటిషు గవర్నమెంటు ధర్మమా యని ఐకమత్యం కల్గింది కాంగ్రెసులో" అని సుభాస్ బోసు బ్రిటిషు గవర్నమెంటుకు వందే అన్నాడు. తీర్మానంలోని కొన్నిభాగాలు సమ్మతం కాకపోయినా, సామ్యవాదులు ఐకమత్యంకోసం సవరణలు పెట్టకుండా అసలు తీర్మానాన్నే బలపరుస్తే యింకా వల్లభభాయి పటేలుగారి ఆగ్రహానికి పట్టపగ్గాలు లేకపోవడం ఆశ్చర్యకరం. తమ అభిప్రాయ భేదాలు ప్రకటింపనేకూడదట. ఏమీ యీ నిరంకుశత్వం! యీ హిట్లరిజం! తన గుజరాతులో తన సమక్షన్ని సామ్యవాదుల కింత సాహసమా? యని సర్దారుగారి కెంత ఉడుకుబోతుతనము! "సామ్యవాదులు సవరణలు పెట్టలేదే యెందుకయ్యా యీ కోపం" అని సభ్యు లడిగితే "పెట్టండి సవరణలు చూద్దాం "అని గద్దించాడు." మన సవరణ లేకపోతే మన వ్యక్తిత్వాని కేమి భంగం వస్తుందో" అనే భావం సామ్యవాదులను పీడించుకు తింటూందని సవరణ పెట్టిన సామ్యవాదులపై విరుచుకుపడ్డారు బుల్లాభాయి గారు. సవరణపెట్టటం మానేస్తే "యేమాత్రం పెడతారో చూస్తాను" అని మురుచ్చి కొడతారు వల్లభాయి. సత్యం, సహనం, సత్యాగ్రహం అని గాంధి మహాత్ముడు జపిస్తూన్న గుజరాతు రాష్ట్రంలో బుల్లాభాయి గర్వంతో చెప్పిన బార్డోలీతాలూకాలో గాంధికి కుడిభుజము లనదగు బూలాభాయి వల్లభాయిగాళ్లు బడిపిల్లకాయలకంటె అధ్వాన్నంగా సభ్యతను విడిచి మాట్లాడినప్పుడు చాలా అసహ్యం వేసింది. సర్వజ్ఞత్వం అనే భావపిశాచం నిజంగా వాళ్ళ నెత్తిపైనుకు తింటోంది అని స్పష్టమైపోయింది. పైగా "రెండేళ్ళనుంచి మిమ్మల్ని సహించాం యింక సహించమంటాడు కళ్ళెర్రజేసి." అవును బాగా సహించాడు. ముఖ్యంగా 7 నెలలనుండి కాంగ్రెసు మంత్రివర్గాలు వచ్చినప్పటినుంచి పార్లమెంటరీ కార్య సంఘాధ్యక్షుడైన సర్దారు బాగా సహించేడు సామ్యవాదులను. ఆ సహన పరిహాసనములో నొక భాగమే బాట్లీ వాలా నిర్బంధము. అందలి ప్రధానాంకములే కాన్పూరు, షోలాపూరు, అహమ్మదాబాదు 144 సెక్షనులు. అందలి ముఖ్య రంగములే బీహారు కిసాను సేవకులపై దాడి. దాదోయి! యికముందు సహించడట. సర్దారు సాధారణుడు కాదు. పార్లమెంటరీ సంఘాధ్యక్షుడు. 7 మంత్రివర్గాలు ఆతడు గీచిన గీటును దాటవు ఖబర్దార్! కామ్రేడ్సు! సర్దారు పాశుపతాస్త్రం వేసేస్తాడు.

కాంగ్రెసు—ఆంధ్రులు

ఈయేడు కాంగ్రెసులో పాల్గొన్న ఆంధ్రుల సంఖ్య స్వల్పము. పట్టాభిగారు మామూలుగా గజ్జ కట్టినారు. ఆయన ధోరణి నచ్చినా నచ్చకపోయినా, అందరు శభాస్ అనేటట్లుంది ఆయన ఉపన్యాసం. అన్నాప్రగడ కామేశ్వరరావు మాట్లాడినాడు. సవరణ కూడ ఉపపాదించినాడు. సుందరయ్య యుద్ధపు తీర్మానాన్ని గూర్చి సవరణ ప్రతిపాదించాడు. రంగాగారు రైతుసంఘాలపై కృపాలినీ తన రిపోర్టులో వ్రాసిన దూషణ వాక్యాలను తీసివేయాలని పట్టుపట్టినారు. సాధారణంగా హడావిడిచేసే తూర్పుగోదావరివాళ్లు యీమారు పికరలేదు. సాంబమూర్తిగారు స్పీకర్‌అయినా యు.పి.రాష్ట్ర స్పీకరు టాండనువలె తెగించి ముందుకువచ్చి మాట్లాడలేకపోయాడు. అన్నపూర్ణయ్యగారు అసలు ప్రతినిధియే కాదుగా! లోకలుబోర్డు సమస్యలు లేకపోవడంచే కాబోలు 'కళా'వారి కంఠం లేవలేదు. మిగతా తూర్పుగోదావరి ప్రముఖులంతా యధాప్రకారంగా చేతులెత్తేరు,

వర్కింగుకమిటీ సభ్యులు.

వర్కింగుకమిటీ సభ్యులు యీసారి యెవరవుతారు? జవహరిలాలు ప్రధాన కార్యదర్శి యౌతాడా? సామ్యవాదులు మళ్ళీ వర్కింగుకమిటీ సభ్యత్వాలు అంగీకరించడమా? అని ఆలోచనలు బయలుదేరాయి. మన పట్టాభి మాట యేమిటి? అని మన ఆంధ్రులలో గుసగుసలు! స్వదేశసంస్థాన ప్రజల హక్కులను త్రోసివేసినా వర్కింగుకమిటీకి రాజీమార్గం చూపించేడు కనుక యీసారి మనవాడికి తప్పదన్నారు. సామ్యవాదులు సభ్యత్వం తీసికోగూడదని యెప్పుడనుకున్నారో అప్పుడు పట్టాభికిక తప్పదనుకున్నారు. లక్నో కాంగెసులో కాస్త గాంధిమతస్థులకు కన్ను కుట్టేటట్లు సామ్యవాదులతో సరసాలు (flirting) ఆడినందున పోగొట్టుకొన్న వర్కింగుకమిటీ సభ్యత్వాన్ని తిరిగి యిప్పుడుఆంధ్రదేశంలో సామ్యవాదుల విజృంభణాన్ని అరికట్టినందుకు ఫలం తీరా పొందలేదేమో యని అనుమానం వేసినా, సామ్యవాదు లీమారు ఉండరు అనేమాట పుట్టగానే పట్టాభిగారి సభ్యత్వం స్థిరమైపోయింది. చివరకు ఆయనను సభ్యునిగా తీసికొన్నందుకు ఆనందంకూడా అయింది. ఏమంటే అభిప్రాయభేదా లున్నప్పటికి, ఆయనవంటి మేధావి యేదీ వర్కింగుకమిటీలో ఒక్క జవహర్‌లాలు తప్ప. వర్కింగుకమిటీ సభ్యత్వాలు రాష్ట్రవారీగా కాకపోయినా, మొత్తంమీద దక్షిణప్రాంతానికంతా యిదివరకు మనిషి లేకపోయారు. ఈ లోపంకూడా పూర్తియైపోయింది. నిజంగా ప్రజా సంస్థయగు కాంగ్రెసులో వర్కింగుకమిటీని యెన్నుకోవాలిగాని నామినేటు చేయగూడదు. ఈ సంగతిని జవహరిలాలు లక్నో అధ్యక్ష పీఠమునుండి శలవిచ్చాడు కాని ఆచరణలో పెట్టలేకపోయాడు. కాంగ్రెసు అధ్యక్షుడు తన యిష్టం వచ్చినవారిని నామినేటు చేసుకోవచ్చుకదా జవహరిలాలులక్నోలోనూ,ఫైజ్‌పూరులోనూ వర్కింగు కమిటీలో పాతవాళ్ళనే వేశేదేమిటి? ఇప్పుడు బోసు కూడా అట్లే చేసేదేమిటి? అని అమాయకు లనుకుంటారు. రషియాను అనుకరిస్తారు సామ్యవాదులు అని ఆక్షేపిస్తారు. కాని యీ విషయంలో కాంగ్రెసు నాయకులు బ్రిటిషు కాన్‌స్టిట్యూషనును అనుకరిస్తున్నారు. బ్రిటిషు పార్లమెంటును రద్దు చేయడానికి అధికారముంది రాజుకు. కాని చేశాడా అతని రాజరికమే పోతుంది. అట్లే మన కాంగ్రెసు అధ్యక్షుని స్థితికూడాను. అందుచే పాతవాళ్ళే సిద్ధమౌతూంటారు. వల్లభభాయి, రాజేంద్రబాబు, బుల్లాభాయి, మౌలానాఅజద్, గఫూర్‌ఖాను— వీళ్ళు తప్పరుకదా! జవహరిలాలును ప్రధానకార్యదర్శిగానే చేద్దామనుకున్నారుగా. కాని ఉద్యోగబంధంలో తిరిగి అతడు చిక్కుకోలేదు. అందుచే కృపాలినీ కది స్థిరమైపోయింది. పెద్ద ముత్తైదువ సరోజిని ఉండగా యువతీమణులు ఆగవలసిందేగా. ఈసారి శంకరరావుదేవుగారిని తప్పించి ఒరిస్సాకు మెహతాబ్‌గారి కిచ్చారు. సామ్యవాది పత్వర్ధనుకూడా తప్పుకోవడంచే మహారాష్ట్రానికి ప్రాతినిధ్యం పూర్తిగా పోయింది. గంగాధరరావు దేశపాండ్యేగారిని మళ్ళీ తీసుకొచ్చారు. శరత్‌బోసు యిదివరకు సుభాస్ స్థానంలో ఉండేవాడు. అతనికి యిదివరలో వున్న ఆక్టింగును పెర్మనెంటు చేశారు. మన పట్టాభికి పట్టం కట్టేరు. జైరాందాస్ దౌలత్‌రామును తిరిగి వుంచేరు, జమ్నాలాలుబజాజు యధాప్రకారంగా కోశాధికారి. సామ్యవాదులు మానెయ్యడం వల్ల అతివాదబలం వర్కింగుకమిటీలో తగ్గిపోయింది కాని సుభాస్ జవహరులు యిద్దరు ఉండడం వల్ల పైగా జవహరిలాలుకు ఉద్యోగబంధం లేకపోవడంవల్ల కొంత లాభంగా ఉంటుందని అనుకోవచ్చు.

చివరకు హరిపుర కాంగ్రెసుకు ఫలిత మేమిటంటే అందరియొక్క 'ఐకమత్యం' అని జయప్రకాశనారాయణ [illegible] అక్షరాలా నిజం అని చెప్పి ముగిస్తున్నా[illegible]

ప్రభుత్వానికి ప్రాణాలధారబోయు స్పెయిన్ విద్యార్థులు

స్పానిష్ విద్యార్థుల వీరగాథలు

భారత విద్యార్థుల కర్తవ్యం ఏమిటి?

స్పానిషు విద్యార్థియుద్యమం

దేశస్వాతంత్ర్యమే ఆశయముగా పెట్టుకొని పని చేయుచున్నహిందూదేశపు విద్యార్థిసంఘాలు, స్పెయిను దేశపు విద్యార్థి యుద్యమమునుగురించి తెలుసుకొనుట, ముఖ్యముగా, అవసరమై యున్నది. ఎందుకనగా ఈరోజు స్పెయిన్‌దేశపు విద్యార్థులందరు, ప్రజాస్వామిక పక్షాలతోగూడి, ఫాసిస్టు నిరంకుశ విద్రోహులతో, ప్రత్యక్షముగా పోరాడుచున్నారు. రాజకీయములను గురించి తీవ్రముగా ఆలోచించుటయే నేరముగా పరిగణింపబడుచున్న మన దేశములోని విద్యార్థిసంఘాలు, ప్రజాస్వామిక విజయము కొరకు పోరాడుచున్న స్పానిషు, చైనీసు, సోవియట్ యూనియన్ విద్యార్థి యుద్యమములనుగురించి నేర్చుకొనవలసిన విషయములు చాలగలవు. సంఘాలయొక్క నిర్మాణం, కార్యక్రమం. విద్యార్థి సంఘాలకు బయట యున్న రాజకీయ పక్షములకు ఉండవలసిన సంబంధం, రాజకీయాల్లో విద్యార్థులు ఎంతవరకు పాల్గొనాలి— అనే విషయం హిందూదేశపు విద్యార్థుల నెదుర్కొనుచున్న సమస్య. పైనచెప్పిన విద్యార్థియుద్యమము అనుభవం నుంచి ఎంతో నేర్చుకొనవలసిన అవసరం ఉందని వేరే వ్రాయనక్కరలేదు. ఇతరసంఘాల అనుభవాన్ని ఉపయోగించుకొనుట మీదనే మన అభివృద్ధి ఆధారపడియున్నది.

1936 జూలై కి ముందు

1936 జులైలో ప్రజాస్వామిక ప్రభుత్వంపైన, ఫ్రాంకో తిరుగుబాటు ప్రారంభమైనది. దానికిముందే స్పెయిన్‌దేశములో బలమైన విద్యార్థి సంఘాలు ఏర్పడియున్నవి. 1936 మార్చివరకు స్పెయిన్‌దేశమును పరిపాలించినది కాథలిక్ నిరంకుశరాజులు, నియంతలు. వీరు విద్యాభివృద్ధికై ఏమాత్రం ప్రయత్నించలేదు. అందుకనే విద్యార్థిసంఘాలు, విద్యార్థులయొక్క సామాన్యహక్కుల, స్వాతంత్ర్యము కొరకు అనేకసార్లు పోరాడవలసి వచ్చింది. ముఖ్యముగా, విశ్వవిద్యాలయములో, విద్యార్థియుద్యమం తీవ్రరూపం దాల్చింది. ప్రిమో-డి-రి వీరా నిరంకుశ నియంతృత్వమునందు తమ నిరసనభావము చూపుచు అనేక సమయాల్లో ప్రదర్శనాలు చేశారు.

V. F. E. H అనేది అఖిల స్పెయిన్ జాతీయ విద్యార్థిసంఘం. దేశములోని కాథలిక్ విద్యార్థులు వేరే ఒక సంఘాన్ని పెట్టుకొన్నారు. కాథలిక్ నిరంకుశ పాలకులకు వ్యతిరేకమగు జాతీయవిద్యార్థి సంఘంకి, బయట నిరంకుశ పాలకులతో పోరాడుచున్న ప్రజాసామాన్య పక్షాలకు పరస్పరంగా నమ్మకం, సానుభూతి రోజురోజుకూ వృద్ధిఅయింది. అందుకనే 1936 మార్చిలో న్యాయసమ్మతంగా ప్రజాస్వామిక పక్షాలు అధికారంలోకి రాగానే, జాతీయవిద్యార్థి సంఘంను, దేశములోని విద్యార్థు లందరియొక్క సంఘముగా గుర్తించారు. స్పానిషు జాతీయవిద్యార్థి సంఘంగూడ ప్రజాస్వామిక ప్రభుత్వమందు, విద్యార్థులయొక్క నమ్మకాన్ని బహిరంగముగా తెలియజేసింది.

1935 అఖిలస్పానిష్ విద్యార్థి సమావేశం

1935 డిసెంబరులో ఒకగొప్ప జాతీయవిద్యార్థి సమావేశం జరిగింది, మాడ్రిడ్‌లో. ఇదిచాల ముఖ్యమైన సమావేశం. ఈసమావేశంలో, స్పెయిన్‌దేశపు విద్యార్థుల నెదుర్కొన్న ముఖ్యమైన సమస్యలను పూర్తిగా చర్చించి తీర్మానములు గావించబడెను. విద్యావిధానములో చేయవలసిన మార్పులు, విద్యాభివృద్ధికి ప్రభుత్వ మవలంబించవలసిన విధానం, విశ్వవిద్యాలయ సభలలో విద్యార్థుల కుండవలసిన ప్రాతినిధ్యం, స్వేచ్ఛ, శాంతికొరకు విద్యార్థులు జరుపవలసిన పోరాటం—ఇంకా అనేక విషయములను గురించి స్పష్టంగా తీర్మానించారు. ప్రపంచ శాంతికొరకు, కాథలిక్ విద్యార్థిసంఘముతో కలసి పనిచేయుటకేమీ అభ్యంతరంలేదనీ, అలాకలసి పనిచేయుట కవసరమైన విధానాన్నిగూడ సూచించారు. ఇదంతా ప్రజాస్వామికపక్షాలు, ఇంకా అధికారంలోకి రాకముందే.

కె. సత్యనారాయణ

1936 మార్చిలో జరిగిన ఎన్నికలలో, న్యాయసమ్మతంగా, రాజ్యాధికారానికి వచ్చింది, ప్రజాస్వామికపక్ష సమ్మేళనం, వెంటనే కాథలిక్‌చర్చి, ధనికవర్గం, భూస్వాములు, ఇటలీ, జర్మనీ ఫాసిస్టు నిరంకుశ నియంతల సహాయంతో ప్రజాప్రభుత్వంమీద తిరుగుబాటుచేసి, నాశనం చేయుటకు పూనుకొన్న విషయం అందరికి తెలిసినదే.

1936 జూలై తరువాత

తిరుగుబాటు ప్రారంభమయిన వెంటనే, అఖిల స్పెయిన్ జాతీయవిద్యార్థిసంఘం, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని బలపరుస్తూ, తమయొక్క విశ్వాసం, సానుభూతిని వెలిబుస్తూ తీర్మానించింది. తీర్మానంతో తృప్తిబడి ఊరుకోలేదు. స్పెయిన్‌దేశపు నాశనమునకు పూనుకొన్న ఫాసిస్టు పిశాచములను తీర్మానములేమిచేయగలవు? ప్రజాస్వామిక ఆశయములతో నిర్మింపబడిన జాతీయ విద్యార్థిసంఘం, ప్రజాస్వామికాన్ని ఫాసిస్టు విద్రోహులనుండి రక్షించడానికి పూనుకొన్నది. ప్రజాప్రభుత్వానికి, తిరుగుబాటు ప్రారంభంలో సరియైన సైన్యనిర్మాణంలేదు— సైన్యంలో 90 వంతులు విద్రోహుల పక్షంలోనే చేరుటవల్ల 18 ఏండ్ల వయస్సుగల విద్యార్థు లందరు సైనికులుగా చేరవలసిందని విద్యార్థిసంఘం ప్రచురించింది. ఆయుధములతో పోరాడగల విద్యార్థు లందరు సైన్యంలో చేరుటవల్ల ప్రభుత్వబలం వృద్ధిఅయింది.

1937 జాతీయ విద్యార్థి సమావేశం.

1937 జూలైలో తిరిగి అఖిల స్పానిష్ జాతీయ విద్యార్థి సమావేశం జరిగింది వాలెన్సియాలో. అందులో విద్యార్థులందరు ప్రజా ప్రభుత్వమునకు ఏవిధమైన సేవజేయుటకైన సంసిద్ధులై యున్నారని తీర్మానించారు. దృఢమైన ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపన వల్లనే సరియైన జాతీయ విద్యాభివృద్ధి కలుగుననీ, ఎన్నో సంవత్సరములనుండి అధికారంలోయున్న నిరంకుశ పాలనం వైఫల్యవల్ల, వీరికి పూర్తిగా అర్థమైంది. ఇదేగాక, ఫాసిస్టు, మిలిటరీవాదపక్షముల యొక్క తిరుగుబాటు యొక్కస్వభావం, అర్థం విద్యార్థులందరు తెలుసుకొన్నారు. దేశములో జరిగేవిషయాలు, విస్పష్టంగాను, స్పష్టముగాను అర్థం చేసుకొనగలిగినవి విద్యార్థిలేకదా? ఫాసిస్టుల తిరుగుబాటు అన్యాయమని గుర్తించి, స్పెయిన్ నాశనానికి ఏమాత్రం అంగీకరించమని, స్పెయిన్ స్వాతంత్ర్యరక్షణకై ప్రాణములనైన గోల్పోవుటకైనా సంసిద్ధులైనారు విద్యార్థులందరూ.

విద్యార్థిసంఘ జెనరల్ సెక్రెటరీయగు 'మునోజ్ సుమె' వాలెన్సియా సమావేశమునందు తన రిపోర్టులో ఈవిధంగా వ్రాసినారు —

"మనసంఘముయొక్క కార్యక్రమ పద్ధతి నేమాత్రము మార్చుకొనలేదు. ప్రజా ప్రభుత్వముయందు వైఖరిగూడ మారదు. విద్యార్థియుద్యమంయొక్క సిద్ధాంతములను, ఉద్దేశ్యములను, ఈరోజు, స్పెయిన్ దుస్థితి సమయంలో, అనుభవంలో పెట్టడమేమన పని"—

ప్రజా ప్రభుత్వ సైన్యమునకు యుద్ధవిమానములో పనిచేయుటకు అనేకమంది ఆఫీసర్లను సప్లైచేసింది, విద్యార్థిసంఘం. ఫాసిస్టు విద్రోహుల తిరుగుబాటుకు పాల్పైన స్పెయిన్ దేశపు స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు చాలమంది ప్రాణముల నర్పించారు. విశ్వ విద్యాలయ డిపేటర్ వైస్ రెక్టరను సమిలి యోడలోసా, విద్యార్థిసంఘ సెక్రటరీయగు కల్వీరో కరాన్కో, వాలెన్సియా విద్యార్థుల నాయకుడగు జాన్‌మార్కో వీరుప్రాణముల నర్పించారు. విశ్వవిద్యాలయ డిపేటర్ స్థాపకుడైన గార్సియాలోర్కాను కూనీచేశారు ఫాసిస్టు పిశాచాలు గ్రానెడాలో.

(మిగతా 11 వ పేజీలో)

నేటి ప్రపంచం

★బ్రిటన్ గండం తప్పింది.

★ఫ్రాంసు అనుకరణ

★టెరూల్ పతనం

★బల్గేరియా పోట్లు.

బ్రిటన్ గండం తప్పింది

ఈడెన్ రాజీనామా కొంత గందరగోళం కల్గించినా అట్టే విషమ పరిస్థితులు కల్గలేదు. పార్లమెంటులో కొంచెము లేబర్ పార్టీ సభ్యులూ, కొందరు లిబరల్స్ చేసిన హడావిడి తప్ప అంతా శాంతంగానే గడిచింది.

ఈడెన్‌ను సమర్థించే సంఘం ఒకటి లాయడ్ జార్జి క్రింద ఏర్పడింది. లాయడ్ జార్జ్ పార్లమెంటు చర్చలలో ఆగ్రహావేశపరు డయ్యాడు. ఈడెన్‌కు వచ్చిన తంతిని 'సెన్సార్' చేయడం గురించిన వాదనలో ప్రధానమంత్రి 'చాంబర్లేన్' తానేమైనా 'అవమానకరమగు' పని చేశానా అని ప్రశ్నించాడు. లాయడ్‌జార్జి "అవును"అంటూ సమాధానం చెప్పాడు.

లిబరల్సు ఆగ్రహం అంతటితోనే కట్టుబడ్డది. కామన్సులో తెచ్చిన 'సెన్సార్' తీర్మానంకూడ ఓడిపోయింది. ప్రధానమంత్రిని సమర్థిస్తూ 330 వోట్లు వ్యతిరేకంగా 168 వోట్లు వచ్చాయి. లేబర్ పార్టీ జనరల్ ఎలక్షన్స్ పెట్టమని ఛాలెంజ్ చేసింది. కాని ఇప్పట్లో ఆ సూచనలే లేవు.

తమను సమర్థించుకొంటూ ఇచ్చిన జవాబులో ప్రధానమంత్రి "గతించినదానిని గురించివిచారించవద్దు. భవిష్యత్‌లో మనంఆశిద్దాం"అన్నాడు. అంటే ఇదివరలో ఇటలీ తప్పులు చేసిన మాట నిజమే. కాని ఇకముందు పరిస్థితుల ననుసరించి స్నేహం చేసికోవాలన్నారు. లార్డు హాలిఫాక్సు కూడా 'అబిసీనియా యుద్ధంలో ఇటలీని ఎదుర్కొంటే ప్రపంచ యుద్ధంలోకి దిగవలసివచ్చేది' అని అన్నాడు. ఈభయమే బ్రిటన్‌ను ఫేసిస్టులవైపుకు మొగ్గునట్లుచేసింది.

లార్డ్ హాలిఫాక్సు (ఇర్విన్) ఈడెన్ స్థానే విదేశ రాజ్యాంగ మంత్రిఅయాడు. దీనికి ఇటలీ జర్మనీలు సంతోషించినయి. ఇదివరకు రాయబారాలు జరిపిన హాలిఫాక్సుకు జర్మనీ సంతోషించక మరేమి చేస్తుంది. ప్రతిసారీ తమ కడ్డువస్తున్న 'ఈడెన్'ను తొలగించడానికి ప్రయత్నాలు సల్పమంటూ ముసోలినీ తన అనుచరులకు వ్రాస్తూవచ్చాడు. ఆకోర్కె నెరవేరింది.

బ్రిటన్—ఇటలీ సఖ్యత కుదిరితే ఇటలీకి చాలా లాభాలున్నాయి. ఇథోపియా గందరగోళాన్ని బ్రిటన్ సానుభూతితో పూర్తిగా అణచవచ్చు. ప్రభుత్వ సహకారంలేక ఇటలీకి బ్రిటన్‌లో అప్పు పుట్టడంలేదు. ఇక ఆభయం పోయింది. స్పైన్‌లో ఏదో తాంత్రికంజేసి ఫ్రాంకో అధిపత్యాన్ని అంగీకరిస్తారు. ఈవిధంగా-ఇన్ని లాభాలుంటే ఇటలీ సంతోషించక మరేమి చేస్తుంది?

దీనితో బ్రిటిష్ కాబినెటులో విషమ పరిస్థితులు సాఫీగాపోయి గండం తప్పింది. ఎలాగయినా అప్పుడే విషమస్థితి దాటిపోయిందని చెప్పలేము. ప్రపంచపరిస్థితులు రోజురోజుకూ మారుతున్నాయి. దానితోపాటు బ్రిటన్‌కూడా....

ఫ్రాంసు అనుకరణ

బ్రిటన్ 'దూడూ' అంటే ఫ్రాంసు 'బసవన్నా' అంటుంది. ఈమార్పులవల్ల అట్టే భేదంకలగలేదని ఫ్రాంసు అంటున్నది. అయితే ఫ్రాంసు వర్సైల్సు సంధి చచ్చిందని, ఆస్ట్రియా, జకోస్లోవేకియాల రక్షించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఏమేమో అంటున్నది. కాని బ్రిటన్ పూర్తిగా ఫేసిస్టులకు లొంగినపుడు ఫ్రాంసుఏమి చేస్తుంది? సోవియటురష్యా స్నేహం మానుకొంటుందా? ఏమో చూడాలి.

టెరూల్ పతనం

టెరూల్ నగరం ఎలాగయితే నేమి పట్టుబడింది. విద్రోహులే గెలిచారు. రెండు నెలలనుంచి ఈపట్టణంవద్ద తీవ్రయుద్ధం సాగింది. స్పైన్ ప్రభుత్వ భవిష్యత్‌అంతా దీనిమీదే ఆధారపడి ఉందని కూడా తలిచారు. అలాంటి నగరం నష్టం కావడం ప్రభుత్వానికి చాల దెబ్బే.

ఈ పట్టణం వశం చేసికోవడంలో ప్రభుత్వ సైనికులు 2 వేలమంది చనిపోయారనీ 3 వేలమంది పట్టుబడ్డారనీ విద్రోహుల వార్తలు తెలుపుచున్నాయి. కాని ప్రభుత్వం ఒక్క మనిషిని గాని, ఆయుధ సామగ్రి గాని, ఏమీ విడిచిపెట్టలేదనీ, తెల్పుచున్నది.

ప్రభుత్వం విడిచిపెట్టినా, విద్రోహులు జయించినా ప్రభుత్వం అక్కడ బలహీన మగుటవల్లనే విడిచిపోయిందని నిశ్చయమయింది. వలెన్షియాకు 12 మైళ్ళ దూరంలో ఫ్రెంచిస్టీ ఎరుపై బాంబులుకూడ వేశారని వార్త. విద్రోహుల ఈవిజయానికి కారణం ఏమిటి? ఈమధ్యనే మళ్ళా ముసోలినీ పంపిన సైనిక సహాయం అయి ఉండవచ్చు.

నెల క్రిందటితో పోల్చి చూస్తే ఫ్రాంకో పరిస్థితులలో చాలా భేదంఉంది. ఆనాటిస్థితి గమనిద్దాం. ఫ్రాంకో తాను జయించిన ప్రదేశాలకు ప్రెసిడెంట్‌నని చెప్పు కొన్నాడు. ఆప్రదేశం మాత్రం మూడింట రెండువంతు ఉన్నదట. కాని ప్రజలుమాత్రం రెండుపక్షాలకు బరాబరిగానే ఉన్నారట. ఈ 'స్వకపోలకల్పిత' అధ్యక్షునికి ప్రభుత్వ రాజ్యాంగాన్ని తన మంత్రులతో నిర్మించుకొడట. మరీ డిక్టేటర్ షిప్ అనుకుంటారేమో అని ఒక సలహాసంఘాన్ని వేశాడు. దీనిలో ఫ్రాసిస్టు కార్లిస్టు పార్టీలవారున్నారు. కాని ఫ్రాంకో కేబినట్‌లో మొదట కుట్రకు కారణభూతుడైన "జనరల్ క్వీపోడి లానో" ను వదలివేశాడు. ఇంకా 'సాంజూరియో', 'మోలా' అనే ఇద్దరు జనరల్స్ ఇదివరకే చచ్చిపోవడంచేత ఫ్రాంకోకు అడ్డేమీ లేదు. ఈ క్రొత్తప్రభుత్వానికి తలా ఒక మంత్రిత్వం తన పూర్వ సైనికస్నేహితులకు ఇచ్చాడు.

ఇక అప్పటి ప్రజాప్రభుత్వ విషయం, అజానా ప్రెసిడెంటు. జూయన్ నెగ్రిన్ ప్రధానమంత్రి. ఇటాలియన్ బాంబులకు లెక్కచేయకుండా రహస్యంగా మీటింగు ప్రదేశం ఏర్పాటు చేశారు. బార్సిలోనాకు దగ్గరగా ఉన్న కొండ ప్రదేశాలకు, మంత్రులు పార్లమెంటు సభ్యులు, పత్రికా విలేఖరులూ పరుగెత్తారు. ఆ సభకు అమెరికానుండి కమ్యూనిస్టు సెనేటర్లు—కాంగ్రెస్‌మన్‌లు 60 మంది అభినందనాలు పంపారు. ఇంకా బ్రిటిష్ స్వీడిష్, ఫ్రెంచి, బెల్జియన్ పార్లమెంటు సభ్యులు సానుభూతి తెలిపారు. తర్వాత యుద్ధాన్ని సింహావలోకనం చేస్తూ కమ్యూనిస్టులు, సోషలిస్టులు, రిపబ్లికన్‌లు, కాథలిక్ పాప్యులర్ ఫ్రంటు పార్టీవారు మాట్లాడారు. పూర్వపు మితవాద ప్రధానమంత్రి 'పోర్టెలా వాలడేర్స్' మాటాడుతూ "ప్రభుత్వం ఇపుడున్నంత బలంగా ఎపుడూ లేదు" అని అన్నాడు.

ఈ సభ జరిగాక ఉత్తరాన 'జాకా' లోను, దక్షిణాన 'కోర్‌డోబా' లోను దాటి సల్పారు విద్రోహులపైన, టెరూల్ యుద్ధం సాగుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితులలోనే జర్మనీలో స్పైన్ విద్రోహులతో కలవమంటూ తిరుగుబాటు జరిగింది. ముసోలినీ సైన్యం పంపడం మానివేశాడని వార్త."వాల్టర్‌స్కైబుల్" అనే ఆతడు ఫ్రాంకో క్రింద ఒక ఒకసం వత్సరం పనిచేశాడు. అతడు కూడ లండన్‌లో ఇలా చెప్పాడు, "ఫ్రాంకోకు 2 లక్షల సైన్యం వస్తే తప్ప లాభంలేదు" అని అన్నాడు, అతని లెక్క ప్రకారం ఫ్రాంకో విదేశ సైనికులు 182,000 మంది ఉన్నారట, ఇందులో ఒక లక్ష మంది ఇటాలియనులు, ఇంకొక లక్ష మంది జర్మనులు 65 వేలమంది మూరులు, 2 వేలమంది ఫ్రెంచివారు ఇంకా ఇతరులు 5 వేలమంది ఉన్నారట ...

1938 జనవరి....నూతన సంవత్సరం—స్పైన్ ప్రజాప్రభుత్వానికి ఇంత ఆశాజనకంగా ఉన్నది. ఇక ఫిబ్రవరికి టెరూల్ విద్రోహుల వశమయింది. ఎంతమార్పు? టెరూల్ పతనంతోనే ఈసమస్య పూర్తిగాలేదు. బ్రిటిష్ ప్రభుత్వంలోని మార్పులు-వానికిగల ఫేసిస్టు వ్యామోహం ఫ్రాంకోకు కొంత సహాయకారిగావచ్చు. కాని స్పైన్ ప్రభుత్వం అకుంఠిత త్యాగంతో. అసమాన దీక్ష ప్రజ్ఞలతో మాతృదేశాన్ని. ప్రజాస్వామ్యాన్ని కాపాడుచున్నది ఇట్టి వీర చరిత్ర చరిత్రలో మనం ఎపుడూ ఎరుగం....

బల్గేరియా పోట్లు.

ముఖ్యమైన పార్టీ నాయకుల 50 మందిని, పూర్వపు మంత్రుల 7 గురిని బల్గేరియా ప్రభుత్వం అరెస్టు చేసింది. పూర్వపు మంత్రి వాసిలెఫ్ ఇంట్లో,వచ్చే ఎన్నికల సందర్భంలో రాజునకు వ్యతిరేకంగా విప్లవం తేవడానికి ఆలోచిస్తున్నారని నేరం. వీరిలో చాలామంది ఎన్నికలో గెలవడానికి అవకాశం ఉంది.

బల్గేరియా బాల్కన్స్‌లో ఒకటి. 1934 లో రాజుగారు రాజకీయ పక్షాలన్నింటినీ రద్దుచేసి దాదాపు నియంతృత్వం స్థాపించాడు. అతన్ని జనరల్ లొకావ్ సమర్థించాడు. మళ్ళా ప్రజాస్వామ్య పద్ధతులకు తిరగాలని రాజుగారు తలచినపుడుకూడా లొకావ్‌కూడా సమర్థించాడు. ఎన్నికలు జరిగాయి. [illegible] వేల అభ్యర్థులలో 100 [illegible]

(మిగతా 10 వ పేజీలో)

నవశక్తి

2—3—38 బుధవారము

హరిపుర కాంగ్రెస్

కాంగ్రెసు మహాసభ విజయవంతంగా ముగిసింది. రంగస్థలము సత్యాగ్రహ సమరంలో చరిత్రాత్మకమైన బార్డోలీ తాలూకా లోని హరిపుర గ్రామము. అధ్యక్షుడు యువక రత్నమగు సుభాష్‌చంద్రుడు. ఇంత కంటె చిన్న వయస్కు డిదివరలో కాంగ్రెసు గద్దె నెక్కియుండ లేదు. గుజరాతు నుండి వెలువడిన రాజకీయ వేదాంతమును మొదటి నుండి ప్రతిఘటించిన రాష్ట్రములలో వంగ దేశమే మిన్నయని లోకవిదితము. కాని సర్దారు పటేలు కలనిచ్చినట్లు గుజరాతులో జరిగిన ప్రతి కాంగ్రెసుకు వంగదేశీయుడే అధ్యక్షుడుగా నెన్నుకో బడ్డాడు. గాంధీ తత్వాన్ని ప్రతిఘటించిన వారలలో కెల్ల మేటియగు సుభాష చంద్రుడు, కరాచీలో యేకాకియై గాంధీ—యిర్విను సంధి నెదిర్చిన సాహసుడు యేకగ్రీవముగా నేడు గుజరాతులో జరిగే కాంగ్రెసుకే అధ్యక్షుడగుట శుభసూచకము.

కాంగ్రెసు చరిత్రలో జవహరులాలు నెహ్రూ యేర్పరచిన సాంప్రదాయమును బోసు పూర్తిగా నిలబెట్టినాడు. అధ్యక్షోపన్యాసము ముచ్చటగా మూడు మాటలేమైనను ముద్దు మురిపెములు గూర్చుచున్నది. జవహరు సంభాషణములలోని గంభీరత, శాస్త్రీయ వివేచనము, మహోన్నత శైలి లేకపోయినను బోసు ప్రసంగము సరళ సుందరశైలిలో నలరారుచు మాధుర్యమును జిలికించుచున్నది. "ఇతర దేశాలతో మనకు నిమిత్తము లేదు. భారత ఖండము యొక్క ముక్తి మార్గము, స్వతంత్రము, ప్రత్యేకము" అని కొన్ని యేళ్ళనుండి ప్రచారములోనున్న ఒంటెత్తు వేదాంతాన్ని ఖండించినాడు. అన్ని దేశాలలో మన పలుకు వినబడాలని ఘోషించాడు. బ్రిటిషు సామ్రాజ్య కుటిల నీతిని చెరిగేశాడు. రాజకీయఖైదీల సమస్యను జాతీయ సమస్యగా చేయుమన్నాడు. రైతు కూలీసంఘాల ఆవశ్యకతను వ్యక్తీకరించాడు. కాంగ్రెసులో వాటికి ప్రాతినిధ్య ముండితీరవలె నన్నాడు. జవహరొక్క సామ్యవాదాన్ని ప్రశంసించాడు. కాని బోసు పై మెట్టెక్కి కాంగ్రెసు సోషలిస్టు పార్టీ యొక్క ఆవశ్యకతను నిరూపించాడు. మనము వద్దన్నను రైతు కూలీ సంఘములు అట్లే నిల్చియుండి తీరునని నొక్కి వక్కాణించాడు. ప్రముఖ రాజకీయ వేత్తల ప్రతిఘటనానికాగి సజీవములై నిల్చుటయే గాక ద్విగుణీకృతోత్సాహముతో పని చేయుట కీసంఘము లు నడుము కట్టుచున్న వన్న వాటిచారిత్రి కావసరాన్ని గమనించమన్నాడు. బుద్ధిమంతులవలె నీసంఘములను కాంగ్రెసు అధీనములోనికిం దెచ్చి కాంగ్రెసును బలపరుచుకోమన్నాడు. రైతుసంఘాలు, సోషలిస్టు పార్టీలు అవసరములు కావని శుద్ధ గాంధివాదియగు వల్లభభాయియు, అంతర్జాతీయ కమ్యూనిస్టునని ప్రకటించుకొను విప్లవవాదియగు యం. యన్. రాయ్‌యు గేలిచేస్తున్న యీరోజులలో బోసు సామ్యవాద సంఘాలకు, రైతుసంఘాలకు చేసిన సాయము ప్రశంసనీయము.

ఎప్పుడునూ రాజకీయఖైదీల సమస్యమీదనే బోసు యితర మహానాయకులను ఢీకొనేవాడు. ఆ సమస్యకే హరిపురా కాంగ్రెసులో ప్రాధాన్యత కలుగుటయు, రెండు రాష్ట్రాలలోమాత్రం మంత్రులు రాజీనామా నిచ్చుటయు జరిగినది. నిజముగా రాజకీయ ఖైదీల విడుదలాందోళనకు అనేక వర్షాలనుండి బోసే నాయకుడు. ఇటీవల సామ్యవాదులు, యితర అతివాదులు చేతులు కలిపి యీ సమస్యపై బ్రహ్మాండమైన ఆందోళనను సాగించినారు. ప్రజాశక్తియొక్క విజృంభణానికి, ఒత్తిడికి మంత్రులు లొంగి ధైర్యంగా రాజీనామా నిచ్చేశారు. మంత్రుల రాజీనామాల గూర్చిన తీర్మానము యేకగ్రీవంగా అంగీకరింపబడినది. తీర్మానములో ఖైదీల నిరశనవ్రతాన్ని అనవసరంగా నిరశించినా, కొన్ని యితర లోపాలు కూడా తీర్మానంలో ఉన్నా; సామ్రాజ్యవాదంతో "నువ్వా నేనా?" యని హోరాహోరీని పోరాడవలసి వచ్చినప్పుడు సామ్యవాదులెప్పుడూ కాంగ్రెసున కండయై నిల్చి తీరెదరని మసానీ చెప్పడం, తీర్మానాన్ని అందరు అంగీకరించడం దివ్యంగా ఉంది.

రైతుసంఘాలపై భీకరు కాంగ్రెసు నాయకులదాడి, కాంగ్రెసు డెలిగేట్ల యెన్నికలలో అతివాదుల నరికట్టడానికి కాంగ్రెసు నాయకులు పన్నిన పన్నుగడలు, స్వదేశీ సంస్థాన ప్రజల పోరాటం కాంగ్రెసు పేరుతో జరుగకూడదని వార్ధాలో తీర్మానించడం—వాని వల్ల దాదాపుగా భగ్నమయిపోయిన ఐక్యసంఘటన (United front) బోసు చెప్పినట్లు బ్రిటిషు గవర్నమెంటు ధర్మమాయని పునరుద్ధరింపబడింది. ఇంత త్వరలో అప్పుడే యు.పి. బీహారులలో గవర్నర్లు గోవింద వల్లభపంతును శ్రీకృష్ణ సింహాను పిలిపించి రాజీచేసుకొని మళ్లీ మంత్రులుగా చేసుకున్నారంటే ఐక్యసంఘటనయొక్క పస వెల్లడియైనది. లక్నోలో కాంగ్రెసు మహాసభాధ్యక్ష పీఠంనుండి మొదటిసారి జవహర్ పండితుడు వర్గసమన్వయనుగూర్చి ముచ్చటించాడు. హరిపురాలో అదే పీఠం నుండి మొదటిసారి బోసు కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారి కృషినేగాక బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీయొక్క సానుభూతినికూడా ప్రశంసించినాడు.

స్వదేశీసంస్థానాల ప్రజలగూర్చిన తీర్మానం యేమాత్రం తృప్తికరంగా లేకపోయినా, కాంగ్రెసుపేరుతో పార్లమెంటరీ కార్యక్రమమైనా జరుగకూడదని తీర్మానించినా, కాంగ్రెసు అనంతరం కూడిన ప్రథమ వర్కింగు కమిటీసభలో మైసూరు కాంగ్రెసుకమిటీకిమాత్రం అట్టిఅవకాశం యిచ్చినందులకు సంతోషం.

మొత్తముమీద కాంగ్రెసు మహాసభ ఐక్యకంఠంతో బోసు ఆధ్వర్యంక్రింద సామ్రాజ్యవాదుల చర్యలను నిరసించింది. స్వాతంత్ర్యపోరాటాన్ని మెట్టెక్కించింది.

విజయ గర్వముతో బుల్లాభాయి బూకరించినా, వల్లభబాయి పదవుల్ని త్రొక్కినా సామ్యవాదులు మాత్రం నిగ్రహంగోల్పోవకుండా దేశక్షేమాన్నే ప్రధానంగా చేసికొన్నందుకు వందనీయులు. సామ్యవాదులు సహనం చూపడం గాంధి శిష్యులు అసూయాపరులై విరుచుకు పడడం చిత్రంగానే ఉంది దృశ్యం.

"ఇండియన్. ఎక్స్‌ప్రెస్" పత్రికకుగూడా అసహ్యంగా తోచింది వల్లభాయి చిందులు. సంపాదకీయంలో బాగా చీవాట్లు పెట్టింది సర్దారు పటేలును. ప్రాజ్ఞుడైన ప్రతివాదు గర్విష్ఠుడు బులాభాయి, వల్లభాయిల అధిక ప్రసంగములు. బూలాభాయిగారు చక్కని సూత్రాన్ని కలవిచ్చారు. "ఎక్కువగా మాట్లాడేవారు అట్టే చేయరు." అని. హరిపురాకాంగ్రెసుకు బూలాభాయి, వల్లభభాయిగారి వెర్రిముర్రి ప్రసంగాలే కళంకాలు. సామ్యవాదుల సహనమే శోభస్కరము.

బోసు నాయకత్వం క్రింద కాంగ్రెసు మహాసభ సామ్రాజ్యవాదులతో తీవ్రమైన పోరాటాన్ని సాగిస్తుందని నమ్ముచున్నాం.

★ వ్యాఖ్యలు ★

శభాస్ దేశభక్తా!

చీరాలకాల్పులు దేశమునంతను గగ్గోలు పరచినవి. గుంటూరు కాంగ్రెసు నాయకులు విచారణసల్పి పోలీసు అధికారుల దుండగములను బయటపెట్టిరి. "కూలీలు రాళ్ళువేశారు. ఆత్మరక్షణకై అధికారులు తుపాకులు పేల్చారు" అను మామూలు కథను జిల్లా మేజస్ట్రీటు పంపినాడు. న్యాయశాఖాధికారిని మరిద్దరు అనధికారులను పంపి విచారణ చేయించవలెనని కాంగ్రెసు నాయకులు గవర్నమెంటును కోరినారు. కాని రాజాజీ ప్రభుత్వమువారు సివిలియను విచారణకర్తగా నియమించినారు. అన్నమడిగిన వానికి సున్నమిచ్చినట్లు జరిగింది. దేశభక్త కొండ వెంకటప్పయ్యగారికి మదరాసు మంత్రివర్గమువారి చర్యపై మిక్కుటమగు ఆగ్రహం కల్గి తంతి నిచ్చారు రాజాజీకి. మిగతా గుంటూరు కాంగ్రెసునాయకులు పత్రికలకు స్టేటుమెంటునిచ్చుచూ మంత్రివర్గమువారిట్లు ప్రజాభిప్రాయాన్ని త్రోసి రాజని రూథర్‌ఫోర్డుగారిని విచారణకర్తగా నియమించుటను తీవ్రముగా నిరశించారు. ఈ తెలివి తక్కువ ఆర్డరును రద్దుచేసికొనకపోతే ఆవిచారణను బహిష్కరింపవలసి వస్తుందని కూడ బెదరించారు. దేశభక్త వెంకటప్పయ్యగారును ఇతర గుంటూరు కాంగ్రెసునాయకులును చూపినగట్టితనానికి మాహృదయపూర్వకాభివందనములు. నిరుడు కొత్తపట్నంఘోరం యీయేడు చీరాల దుండగం గుంటూరుజిల్లాలోనే జరిగాయి. ఇతర ఆంధ్రనాయకులిదే అదను అక్కసు తీర్చుకోడానికని సామ్యవాదులనుఆడిపోస్తే గుంటూరునాయకులు మాత్రం కొత్తపట్నం విషయంలో అద్భుతంగా ఆడుకున్నారు.

చీరాలవిషయంలో వారు చూపుచున్న పట్టుదలకు దేశభక్తునకును గుంటూరుమండల నాయకులకును మా జే జేలు. గుంటూరు జిల్లాబోర్డుకూడా మంత్రివర్గంవారి చర్యను నిరసించింది. గుంటూరుజిల్లాలో పెదనందిపాడు ఫిర్కాలో 1931 వ సం॥ పన్నులనిరాకరణ సందర్భంలో అనేక అత్యాచారాలనుగావించిన రూథర్‌ఫోర్డుగారిని ఆజిల్లాలోనే చీరాలదురంతాలను విచారించడానికి మనమంత్రివర్గం పంపిందంటే యెంతహాస్యాస్పదమోవేరుగ చెప్ప నక్కరలేదు.

రాజాజీ ప్రభుత్వంవారు ప్రతిష్ఠకై పెనుగులాటకై ప్రజాభిప్రాయాన్ని గౌరవించి రూథర్‌ఫోర్డుగారిని వెనుకకు రప్పించి న్యాయమైన అనధికార విచారణ సంఘాన్ని నియమింతురుగాక యని కోరుచున్నాము.

రంగాగారిని రక్షించారా?

ఆచార్య రంగాగారిని యీమధ్య పంజాబు లోకి రావద్దని నిషేధించారు. దానిని నిరసిస్తూ హరిసింగుగారను నొక సభ్యుడు పంజాబు అసెంబ్లీలో ప్రతిపాదిస్తే ప్రధానమంత్రి సర్ సికిందర్ హయ్యత్‌ఖానుగారు చిత్రంగా జవాబిచ్చారు. రంగాగారు బాధ్యతగల పెద్దమనిషేకాని ఆయనను దౌర్జన్యంలోకి లాగెయ్యడానికి ఒకసంఘంవారు ప్రయత్నించి పంజాబు రమ్మన్నారట. దయార్ద్ర హృదయులగు పంజాబు ప్రభుత్వంవారు రంగాగారిని "ప్రమాదకరమైన స్నేహితుల" బారినుంచి రక్షించడానికి యీ నిషేధపుటాజ్ఞనిచ్చినారట. నిరుడు మసానీనిఘాటేనుయిల్లే పంజాబు ప్రభుత్వం నిషేధించింది. వెనుక లోకమాన్య తిలకును బిపినచంద్రపాలును పంజాబుకు రాకూడా నిషేధించినప్పుడు అప్పటి పంజాబు గవర్నరు సర్ మైకేల్ ఒడయరు చెప్పిన జవాబుకూడా యీ ఫక్కీనే ఉన్నదని ఒక మెంబరు ఎత్తిపొడిచాడు. రంగాగారు మితవాదాభిప్రాయాలు కలవారని హరిసింగుగారూ అన్నారు. ప్రధానమంత్రికూడా రాకను నిషేధించవలసినంత ఆక్షేపణీయమైన ఉపన్యాసాలు కావని రంగాగారి కొక శాభిదు నిచ్చేరు. అయితే యెందుల కీ నిషేధం? మితవాదాభిప్రాయాలు గలవారిని చూస్తేనే యింత భయమైతే పరిపాలన చేయడం చేతకాదని పరుగెత్తుట మంచిది. కాని యిట్టి వెర్రిముర్రి వుత్తర్వుల నిచ్చుట క్షంతవ్యము కాదు. సామ్రాజ్యవాదం యిట్లు చిందులు త్రొక్కడమే కారణం జైళ్ళలో గురుముఖసింగువంటి వీరులు ప్రాయోపవేశ దీక్షను పూనడానికి.

పట్టాభిగారి వర్కింగు కమిటీ సభ్యత్వం

మాకును వారికిని యెన్ని అభిప్రాయభేదాలున్నా డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు రెండేళ్ళ అజ్ఞాతవాసానంతరం తిరిగి వర్కింగు కమిటీసభ్యత్వాన్ని పొందినందులకు హృదయపూర్వకముగ అభినందిస్తున్నాము. వారి ప్రతిభ, నునిశితబుద్ధి, వాక్చాతుర్యము సామ్యవాదము నరికట్టుటకు గాక లక్నో కాంగ్రెసు రోజులలోవలె అతివాద మితవాద సమ్మేళనానికై యికముందైనా వినియోగిస్తారని నమ్ముతున్నాము.

పోలీసువారి అక్రమ చర్యలు.

కే. యల్. నరసింహం యం. యస్. యం రైల్వే పనివారల సంఘఆర్గనైజరుగారిట్లు వ్రాయుచున్నారు,

రైల్వే పనివారల సంఘము దాదాపు 16 సంవత్సరములనుండి రైల్వే కార్మికుల కష్టాలు తొలగించుకొనుటకు ప్రయత్నం జేయుచున్నది. దానికి వి. వి. గిరిగారు కొంతకాలము అధ్యక్షతకూడా వహించి నమ్మకమగు నాయకత్వము వహించి పని జేశారు. ఈ సంవత్సరము సకల యూనియన్ బ్రాంచీలు ప్రతి చోటా ఏర్పడినవి. వేలకు వేలు సభ్యులుగా జేరారు. రెండు నెలలనుంచి పోలీసువారు కార్మిక సంఘములో ఎవరు జేరుచున్నది అడుగుతున్నట్లు తెలియుచున్నది. గుంటకల్లులో పోలీసువారు ప్రతివారిని అడగినారట. భీమవరంలో సభ జేస్తూవుంటే పోలీసు యిన్‌స్పెక్టర్లు వచ్చినారట. తెనాలిలో గ్యాంగువారిని కొందరిని అడుగుచున్నారని తెలియుచున్నది. యీ విధంగా ప్రతి వూరులోను పోలీసుల జోక్యం జేసుకొనుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. ఇట్లు పోలీసువారు ప్రవర్తించుటచేత కొంతమంది అమాయకపు గ్యాంగు కూలీలు భయపడుచున్నట్లుకూడా తెలియుచున్నది. రైల్వే పనివారలందరు భయపడ నవసరము లేదు. పోలీసువారియొక్క నెంబర్లు కనుకొని వారు ఏమని బెదరించినది వెంటనే యూనియన్ అఫీసుకు తెలియపరచవలసినదిగా కోరుచున్నాను. కాంగ్రెసు మంత్రులు వున్న సమయములోనే యీవిధంగా జరుగుట శోచనీయము. కాని జి. కృష్ణమూర్తి M. L. A. యూనియన్ కార్యదర్శి రాజగోపాలాచారిగారికి గుంటకల్లులో తెలియపరచారు. ఎచ్చట ఎచ్చట ఏ పోలీసువారు జోక్యం కలుగజేసుకొన్నది తెలియపర్చమన్నారు. కావున రైల్వే కార్మికులు భయపడకుండా యూనియన్‌లో ఎక్కువమంది జేరవలసినదిగా కోరుచున్నాను.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

బె జ వా డ.

సర్క్యులర్ 7

అన్ని రైతు సంఘాలకు

I ఎన్నికలు

4-3-38 జిల్లారైతు సంఘములనుండి సభ్యుల సంఖ్య (తాలూకా వారిగా) సభ్యత్వ రుసుము ఆం॥ రా॥ రై॥ సం॥ నకు చేరవలసిన తేది.

20-3-38 అఖిలభారత రైతుమహాసభకు అధ్యక్షుని నామినేషను చేరవలసిన తేది.

18-3-38 అఖిలభారత రైతుమహాసభకు డెలిగేట్ల నెన్నుకొని ఆ రాం కో రై/ సం/ నకు పంపవలసిన తేది.

20-3-38 అ॥ భా॥ రై॥ సభాధ్యక్షుని ఎన్నిక అ॥ భా॥ రై॥ స్థాయి సంఘసభ్యుల ఎన్నికలు పూర్తి అయి ఆం॥ రా॥ రై॥ సం॥ నకు చేరవలసిన తేది.

21-4-38 }
24-4-38 } బెంగాలులో అఖిలభారత రైతుమహా సభ.

వగైరా—

(1) సభ్యుల లిస్టులు పంపనక్కరలేదు. తాలూకాలవారీగా సంఖ్యమాత్రం పంపాలి.

(2) ఫిబ్రవరి నెలాఖరులోగా సభ్యులుగా చేరిన వారే ఓటుచేయుట కర్హులు.

(3) అ॥ భా॥ రై॥ మహాసభ డెలిగేట్లే ఆంధ్ర రాష్ట్ర రైతుస్థాయి సంఘసభ్యు లగుదురు.

(4) అధ్యక్షస్థానమునకు కాండిడేటును 5 గురు డెలిగేట్లు సూచించాలి.

(5) జిల్లా తాలూకా, ప్రాథమిక సంఘాల ఎన్నిక తేదీలు ముందు ప్రకటించబడును.

II రైతురక్షణ దళము

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ యాజమాన్యమున సంచారము చేయుచున్న రైతురక్షణదళము మార్చి 25 వ తేదీకి మద్రాసుచేరును. అనాడే అసంబ్లీ భవనమునకు రాయబారము వెడలును. ఆనాటికి ప్రతిజిల్లానుండియు కనీసము 5 రు ప్రతినిధులైనను రావాలి. ప్రత్యేక విషయములపై ప్రత్యేక మెమోరాండములలోకూడా రాయబారములు రావాలి. అట్టి మెమోరాండములు, మహజర్లు మార్చి 20 వ తేదీలోగా ఈ ఆఫీసునకు పంపబడాలి.

బెజవాడ }
24-2-38 }

ఇట్లు
నంబూరి ప్రసాదరావు
మేనేజరు,

స్వీకృతి

(1) జవహర్‌లాల్ ఉపన్యాసాలు.

(2) నెహ్రూ చరిత్రము
కొమండూరి శఠకోపాచార్యులు, ఎం. ఏ. బి. ఎల్.

(3) ఆఫ్రికా వంపకం

కాళీపట్నపు కొండయ్య ఎమ్. ఎస్. సి.

(4) విప్లవ గీతాలు

విశ్వసాహిత్యమాల

(12 వ పేజీ తరువాయి.)

కాంగ్రెసు సంఘములు, పార్లమెంటరీ సంఘములపై అధికారము కలదని నమ్ముచున్నాము. ఇట్టి కాంగ్రెసోద్యమము, కాంగ్రెసు సంఘములు, పార్లమెంటరీ సంఘములచే చేయించలేకపోయిన, కాంగ్రెసు సంఘములకు, అధికార మెక్కడున్నదో తెలియకున్నది. కాని అధికార మున్నదని మాత్రము ప్రచారము చేయుదురు.

ఈ విషయ మంతయు మీకు వ్రాయుట ఏవిధమైన స్వలాభముచేతను; ఇతరుల కిచ్చిరనే ఉక్రోషము చేతను వ్రాయలేదని మాత్రము, సవినయముగా మనవి చేయుచున్నాము. సంస్థ ఒకరికి చెందినది కాదు. కావున ఇందులో స్వవిషయము; స్వలాభము. ఏమి లేదని తెలిసికోగలరు. రాష్ట్ర సంఘ కార్యదర్శిగారు ఇట్టి లోపము లున్నప్పుడు తెలియపర్చవలసినదిగా కోరినందున మే మీవిషయమును మీకు వ్రాస్తిమి. కనుక దీని విషయమై తగు చర్య తీసుకొని ఇకముందైనను ఇట్టి లోపములను జరుగకుండునటుల చేయుదురని నమ్ముచున్నాము.

రాష్ట్ర సంఘ కార్యదర్శిగారికి పంపబడినది గాన దీనిని తమరు ప్రచురించవలయునని ప్రార్థన.

దాసాక తిరపతిరాజు
స్వదేశీ వస్తు నిలయము.
రా జ మం డ్రి.

రాజాజీప్రభుత్వపులొంగుబాటు

చీరాల విచారణ.

ప్రజాందోళన ఫలించింది. రాజాజీ ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి లొంగి తమతప్పన దిద్దుకొని రూథర్ ఫోర్డ్గారి విచారణను ఆపేశారు. హైకోర్టు జడ్జీకాకరిని నియమిస్తారట. ఆంధ్రదేశం అంతా యీకాల్పులకు అట్టుడికి పోయినట్లు ఉడికిపోయింది. లెక్కలేనన్ని నిరసనసభలు జరిగాయి. మాఆఫీసుకు కుప్పలు తిప్పలుగా వచ్చిపడిన ఆమీటింగు రిపోర్టులు. స్థలాభావంచే ప్రచురింపలేకున్నందుకు చింతిల్లుచున్నాం. మంత్రివర్గాలు తప్పటడుగులు వేసినప్పుడు ప్రజాందోళన యెంత అవసరమో దీనివల్ల అర్థమౌతోంది.

శ్రీధ్గరా జ్యోతిషాలయమ్.

జాతక చక్రముచేయుటకు రెండు రూపాయలు. సం॥ర ఫలితములు నెలవారీగా ఐదురూపాయలు జీవితమంతయు అన్ని భావములు వ్రాయుటకు పదిరూపాయలు. నాల్గు ప్రశ్నలకు ఒక రూపాయి మాత్రమే!

రక్షరేకులు యివ్వబడును.

గుణములేనిచో సొమ్ము వాపసు చేయబడును.

సర్వకార్యార్థ సాధనకు 2—0—0.

సంతాన ప్రాప్తికి 5—0—0

యింకా ఇతరమైన వాటికి వచకములు (రక్షరేకులు) ఇవ్వబడును. అన్నిటికి పోస్టేజీ అదనము.

బ్రహ్మవిద్యోపాసి
పండిట్, యన్. రాజశేఖరశాస్త్రి
నెం. 10 డి. ఎడ్వర్డు యిలియట్ రోడ్డు.
" చింతామణి " మైలాపూరు,
మద్రాసు.

నేటి ప్రపంచం.

(7 వ పేజీ తరువాయి)

మంది పూర్వపు పక్షంవాళ్లే ఉండటం. రైటిస్టు పార్టీకి చెందిన 'క్రానోవ్‌స్కీ' గారికి సరిపడలేదు. 'ఇండిపెండెంట్' అభ్యర్థులే నిలబడటానికి అర్హులని అతడు ప్రకటించాడు. పూర్వపు పార్టీమీటింగుల నిషేధించాడు. దీనితో యుద్ధమంత్రి అయిన 'లాకావ్' రాజీనామా నిచ్చాడు. ఈ క్లిష్టపరిస్థితులలోనే రుమేనియాలో ఫేసిస్టు అనుకూలుడగు 'గోగా' ప్రభుత్వం కనపడింది. దానితో బల్గేరియాలోని ఫేసిస్టులకు కూడా ఉత్సాహం ప్రబలింది. సోఫియా నగరంలో ఫేసిస్టు ప్రదర్శనాలు 'స్వస్తిక' మార్కుగల పోస్టర్లు అంటించారు. ఇది నెలనాటి సంగతి....

ఇక న్యూస్ క్రానికల్ మరొక విషయం ప్రకటించింది. కమ్యూనిస్టు సానుభూతి గలవారని అనుమానించి 300 మందిని అరెస్టు చేశారు. ఇది కూడ ఒక ఎత్తుగావచ్చు. ఎన్నికలు చాలా రోజులనుంచి అపుదల చేయబడింది. మళ్ళా ఎన్నికలలో ప్రజాపక్షం గెలుస్తుందని వీరి భయం. వీరిని గురించి న్యూస్ క్రానికల్ విలేఖరి ఇలా వ్రాశాడు.

"కొందరు ధైర్యంగల మనుష్యులున్నారు చీకట్లలో, రహస్యప్రదేశాలలో, మీటింగులు చేస్తున్నారు. వీరిపేర్లు ఎవ్వరివారికే తెలియదు. వీరు 6,500,000 మంది ప్రజల హక్కులకోసరం పోరాడుచున్నారు" అరెస్టుకాబడిన వారిలో లేబర్, లెఫ్ట్, అగ్రేరియన్ పార్టీల వారున్నారు. ఇవి అన్నీ నిషేధించబడినవి. వాళ్ళంతా పాపులర్ ఫ్రంటుకోసరం పాటుబడుతున్నారు. దీనినిబట్టి బల్గేరియాలోకూడా ఫేసిజం ప్రబలుతున్నదని నిశ్చయమౌతున్నది.

విజ్ఞానం

సంపాదకులు: కాళీపట్నపు కొండయ్యగారు

మానవ సంఘంలోని మూఢత్వం, దారిద్ర్యం, దుఃఖం నిర్మూలంచేసి, భూతలం మానవకోటికి ప్రత్యక్ష స్వర్గంగ చేయగల నవయుగ సంస్థాపనకు ఆధారభూతమైన విజ్ఞానం వ్యాపింపజేసేపత్రిక. అందరికీ అర్థమయ్యే సులభమైన భాషా, వ్రాసినవిషయాలు స్పష్టపరచే బొమ్మలూనూ.

సంవత్సరానికి 6 సంచికలు - చందా 4 రూపాయిలు. ప్రకటనదార్లకు ప్రత్యేక సౌకర్యాలు. వివరాలకు వ్రాయండి.

మేనేజరు, విజ్ఞానం. రాజమండ్రి.

స్పానిష్ విద్యార్థి సంఘము

(6 వ పేజీ తరువాయి)

ఆయుధములతో పోరాడగలిగిన విద్యార్థులందరు అగడ్తలలో (Trenches) పోరాడుతుంటే మిగిలిన వారు విద్యార్థి సంఘ నిర్మాణమును, కార్యక్రమమును చక్కగా నెరవేరుస్తూ, నిర్వహిస్తున్నారు. యుద్ధపు అగడ్తలలో సైనికులు గానేగాదు సేవజేస్తున్నది విద్యార్థులు. విద్యా విహీనత కు మొట్టమొదటకు విద్యార్థిసంఘం సర్వవిధముల పాటుబడుచున్నది. సైనికుల క్లబ్బులు, గ్రంథాలయాలు, ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నారు. సైనికులకొరకు. అగడ్తలలో పోరాడుచున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకముగా ఒక పత్రికను ప్రచురిస్తున్నది విద్యార్థిసంఘం.

ఇంతేగాదు. రైతులకు, కార్మికులకు, దేశములో జరిగే విషయములు, వాటిఅర్థమును గురించి, స్పెయిన్ యుద్ధమందు ఇతర దేశములయొక్క వైఖరి, రష్యాచేసే సహాయాన్ని గురించి ఎప్పటికప్పుడు బోధచేయటానికి పూనుకొన్న విద్యార్థిసంఘము. కొన్నివందల గజాల్లో బాంబులు ప్రేలుచున్నప్పటికి, సక్రమముగా తన కార్యక్రమాన్ని సాగిస్తూ, పత్రికనుగూడ ప్రచురిస్తుంది, మాడ్రిడ్‌లోని విద్యార్థి సంఘం.

స్పానిషు విద్యార్థులందరు ఏదోఒక రీతి (రాజకీయ) పక్షానికి చెందినవారు. ప్రతివిద్యార్థి సోషలిస్టు గాని, కమ్యూనిస్టుగాని, అరాజకవాదిగాని, రిపబ్లికన్‌గాని అయివుంటాడు. నిరంకుశపక్షములు ఇన్నాళ్ళుచేసిన ద్రోహం, పూర్తిగా అర్థంచేసుకొన్నాడు స్పానిష్ విద్యార్థి, సాంఘిక, రాజకీయముగా పీడింపబడిన స్పెయిన్‌దేశములోని విద్యార్థులందరికి ప్రజాస్వామికస్థాపనకొరకై పోరాడే తీవ్రవాదపక్షంలో చేరి పనిచేయడమే, విధియైనది.

1937 జూలైలో వాలెన్సియాలో జరిగిన సమావేశానికి, యుద్ధపు అగడ్తలలోనుంచి, మిలిటరీ శిక్షణ ఎచ్చే స్కూళ్ళనుంచి, హాస్పిటళ్ళనుంచి చాలామంది అభ్యర్థులు వచ్చారు. ఇతరయువజన సంఘాలు, విద్యాధికుల సంఘాలుగూడా ప్రతినిధులను పంపినయి. ప్రజాప్రభుత్వము తరపునగూడ ప్రతినిధి హాజరైనాడు. రిపబ్లికన్ సైన్యముయొక్క నాయకుడగు ఆల్ కలాజమోరా అధ్యక్షుడు. ప్రపంచశాంతికి విరోధియగు ఫాసిజమును నాశనము గావించుటకు, జయము చేకూరువరకూ విద్యార్థులందరూ పోరాడవలసినదని ప్రతిజ్ఞచేశారు. ఈతీర్మానము నాధారముగా. ప్రపంచములో విద్యార్థులందరకు, స్పెయిన్ ప్రజాప్రభుత్వానికి సహాయంచేయమని విజ్ఞప్తి చేశారు.

1937 అక్టోబరులో విద్యార్థులయొక్క విధులను, హక్కులను గురించి ప్రచురించిన ప్రకాశిక ప్రకారం, ప్రతి ఒక్క స్పానిషు విద్యార్థి గూడ ప్రపంచ శాంతి సౌభాగ్యములకు విరోధియగు, యుద్ధానికి కాలుద్రవ్వే ఫాసిజమును నాశనం గావించుటకు సిద్ధంగా ఉండవలెనని, స్పెయిన్ దేశసంరక్షణకొరకై, ప్రపంచశాంతికొరకై, ప్రజాస్వామిక విజయంకొరకు తనయొక్క సర్వశక్తులను వినియోగించి, మిలిటరీ శిక్షణ నిచ్చు స్కూళ్ళలో శిక్షణను పొంది, దేశమును రక్షించి, నిజమైన నాగరికత, విద్యాభివృద్ధికి పాటుపడవలెనని.

యూనియన్‌లో చేరుట నేరమా !

యీమధ్య ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి వర్కుషాపులో పనిచేయు కార్మికులంచరు, కష్టా లన్నియు, నివారించుకొనేనిమిత్తం యూనియన్ స్థాపించుకొనిరి. ఆ సంఘములో కంట్రాక్టరువద్దగల పనిచేయు కార్మికులను కూడా చేర్చుకొనిరి. పేదకార్మికులను పీల్చిపిప్పిచేయుచున్న కంట్రాక్టుపద్ధతి తొలగించుటకు, ఉదిరాజులలో యూనియన్ ఆందోళన చేయుచుండగా, కంట్రాక్టరు, కార్యదర్శులను, తనవద్దగల పనిచేయుచున్న కార్మికులను చాలా కఠినముగా దూషిస్తూ "నేను మిమ్ములను పోషిస్తూవుంటే యూనియన్‌లో చేరుతారా?" అని నిరపరాధులగు యిద్దరు కార్మికులను పనినుండి తొలగించెను. ఇది అన్యాయమని చెప్పక తప్పదు ముఖ్యముగా మనవిచేయునది ఏమనగా, కార్మికులు శ్రమపడి పని చేస్తే వచ్చే లాభమువల్ల కంట్రాక్టరు పోషింపబడుచున్నాడా? లేక కంట్రాక్టరే కార్మికుల పోషించుచున్నాడా? అనే విషయము పాఠకులే విమర్శించెదరుగాక. యిది యిలా వుండగా, డిపార్టుమెంటులో జీతము తీసుకుంటున్న కార్పెంటరుమేస్త్రి అని పిలువడే ఫ్లోటింగ్‌ప్లాటూన్ మేస్త్రి యూనియన్ ఏమి ప్రయోజనము లేదని పనివాండ్రకు బోధిస్తూ కంట్రాక్టుపద్ధతి చాలా మంచిదని చెప్పుటకు కారణం కంట్రాక్టరుకు యీయనకు వుండే మామూళ్లు పోవుననే విచారముతప్ప వేరేమియు లేదని ఏర్పడుచున్నది. ఈ మేస్త్రి తాను ఒక ప్పుడు కార్మికుడన్న సంగతి మరచి నేడు సోదరకార్మికులకు ద్రోహము చేయుటకు పూనుకొనుట శోచనీయము. కావున కార్మికులందరు నిరుత్సాహపడక వారిలో సంఘీభావము పెంపొందించుకొని యైక్యకంఠముగా ఆందోళనచేస్తే త్వరలోనే పనివారల చిక్కులు పరిష్కరింపబడునని ఆశిస్తూ యున్నాను.

(ఒక కార్మికుడు.)

గ్యాంగు కార్మికలోకము.

రైల్వే డిపార్టుమెంటులో ముఖ్యమైనవి మూడు శాఖలు. ఒకటి యింజనీరింగుశాఖ. దీనినే పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు యందురు. ౨. లోకో డిపార్టుమెంటు. ౩. ట్రాఫిక్ డిపార్టుమెంటు.

ఇంజనీరింగు డిపార్టుమెంటులో మన కందుబాటులో నున్న పెద్దయాఫీసరు ఇంజనీరుగారు. ఆయన క్రింద అసిస్టెంటు ఇంజనీర్లు, వారిక్రింద పి. డబ్ల్యు. డి. ఇనస్పెక్టర్లు, అసిస్టెంటు పి. డబ్ల్యు. డి. ఇనస్పెక్టర్లు, సబ్ యినస్పెక్టర్లు, శక్షను మేస్త్రి, గ్యాంగు మేస్త్రి, కీమేను, ట్రాలీకూలీలు, గ్యాంగుకూలీలు, గేటుమేను, వగయిరా ఉందురు.

గ్యాంగు ఒక్కంటికి తొమ్మిదిమంది చొప్పున సుమారు పదునాలుగు గ్యాంగులవరకు ఒక యినస్పెక్టరు క్రింద నుండును. గ్యాంగుకూలీయొక్క జీతము ౧౨, ౧౩ రూపాయిలు లగాయతు ౧౫ రూపాయిల వరకు పెరిగి, యెదుగు బొదుగు లేకుండ నుండును. వీరు సూర్యోదయ పూర్వమందు ఇల్లువిడిచి, సూర్యాస్తమయము అయినతరువాత నింటికి చేరుదురు. ఎప్పుడైనా శలవుదినము పగలు యింటివద్ద యుంటే, వీరి సంతానం తల్లులను, యీక్రొత్తమనిషి ఎవరని యడుగుటకూడా సంభవించినట్లు వినుట యాశ్చర్యము లేదు. వీరిలో చాలామంది పూళ్ళల్లో నివసించుచూనున్న వారే. వీరికి ప్రత్యేకత రైల్వే కంపెనీవారిచే కట్టబడ్డయిళ్లుగాని, యింక యితరమైన సౌకర్యములుగాని కానరావు. వీరియొక్క బాలుర విద్యాభివృద్ధులతో కంపెనీకేమీ సంబంధము లేదు. వీరికి యిచ్చు జీతము చాలాస్వల్పము. కుటుంబములు చాలాపెద్దవి. దానికిసాయం పైయధికారులకు ముడుపులు. యీవింత ప్రపంచము చాలా ఆశ్చర్యం. గ్యాంగు మేస్త్రి పని కాళీవస్తే కీమేనులు అందరు దానికి అర్హులు. అందుచే వున్న కీమేను లందరు రెండేసి వందలరూపాయలు. చక్రకేళీ గెల్లు, బత్తాయిపళ్ళు, పనసపళ్లు, సమ్మరవుతే సపోటాపళ్లు, మంచికమ్మని ఆవునెయ్యి, చెరుకుపానకం మొదలైనవాట్లతో వాయనాలు చెల్లించాలి. దీనితో యెవడి నవగ్రహశక్తి బాగుంటే వాడికి, ఆపోస్టు యివ్వబడుతుంది. కీమేను కాళీకి, గ్యాంగుమేనులందరూకూడా యిదేవిధముగా వందరూపాయల మంత్రపుష్పముతోటి చెల్లించుకోవాలి. ఇందులో ఉద్యోగము రానివారి రూపాయీలు మాత్రం తిరిగి యిచ్చివేయబడతవి. ఇంక సంవత్సర వార్షికములు: గ్యాంగు వక్కంటికి పచ్చగడ్డి మామూలు పది రూపాయీలు, ఎండుగడ్డి మామూలు పదిరూపాయీలు. తుమ్మ తాడి మామూళ్లు నాలుగు రూపాయీలు. వారం వక్కంటికి వీశెడు నెయ్యి. సంవత్సరములో వచ్చే మొదటియింక్రిమెంటు జీతము. క్రిస్టమస్ మామూళ్ళు పదిరూపాయీలు. నిప్పుకోళ్ళు, లేతకోడిపెట్టలు, కోడిగ్రుడ్లు ఎప్పుడవుసరమయితే అప్పుడు తప్పదు. ఇకవీరికి మిగిలేదేమిటి. ఈరోజులలో వీరికి పూరికే యిచ్చు రయితులెవరు. దూళ్ళు గట్టుమీదకొస్తాయన్నా, గడ్డిమోపులను లైనుక్రాసుచేయనియ్యమన్నా లెక్కచేయు వెర్రిరయితులెవరు. గట్టిగామాట్లాడుతే రయితు సంఘం కార్యదర్శిగారికి వ్రాస్తారు. అందుచే వారి నడగే అడగరు. యింకేమి చేస్తారు. ఇంటి దగ్గిర కూలీ నాలీ చేసి పెళ్ళాల కష్టాల్ని వ్యయ పరుస్తారు. గట్టిగామాట్లాడుతే వుద్యోగానికి తిలోదకాలు. ఈపని మాని వ్యవసాయానికెడితే, నాగటికొన పట్టుకోవడం తెలియదు. యింకేం చేస్తారు.

ట్రాలీ కూలీలు; వీరు యే తెల్లవారుఝామున లేస్తారో, తెల్లవారుసరికి రయిలుపట్టాలపై రెండు కాళ్లు, ట్రాలీ కొయ్యలపై రెండుచేతులు వేసుకొని పరుగెడుతూవుంటారు. తిండీ తిప్పలు ఎప్పుడో. చివరకుయేయర్ధరాత్రి వేళో చీకటి పడినతర్వాత రైలెక్కి యింటికి జేరుకుంటారు. యింతా అయితే రాత్రి దొరగారియింటికాడ పంతులువారీగా కాపలాలు తొంగోవాలి. ఒక కాబూలు సాహేబు తుని శక్షనులో వుండే ట్రాలీకూలీకి నాలుగురూపాయీలు బదులిచ్చి, వాణ్ణిచూడలేక తల్లక్రిందులుగా తపస్సుచేసేడు. చివరకు ఆరుమాసాలయిన తర్వాత మొన్న సంకురాత్రి నాడు రాత్రి దొరగారింటికాడ పట్టుకున్నాడు. చెవుల నున్న పోగులు ఎదురుగానున్న కాఫీ హోటలులో అమ్మించి, వడ్డీతోసహా వసూలుచేసేడు. అది నాకళ్ళ పడింది. ఘోరం........అన్యాయం.... యీడిపార్టుమెంటులోగూడా చాలామంది యూనియను మెంబర్లయినారు. చందాలిచ్చుచున్నారు. గాని, వారలయొక్క బాగోగులు యూనియనుకు చెప్పుకొని, యూనియన్ ద్వారా కష్టసుఖములు కడతేర్చుకోవడం యింకారాలేదు. ఇకమీదనైనా గుర్తెరిగి, సరియైన మార్గములోనికి వచ్చునని అవకాశములు గోచరమవుచున్నవి.

కాకినాడ కాలేజీ ప్రినిసపాల్‌గారికి బహిరంగలేఖ

విద్యార్థుల కడగండ్లు

ఆర్యా, ఈజాబు వ్రాసేముందు నేనెంతో చింతించాను. మీమీద వ్యక్తిగతంగా నేమీవ్రాయలేను. నాచేతులాడవు. మీఅఖండంతంత దేశభక్తి, మానవసేవ మీస్వక్తిని చూపింపనీయవు. అందుకనే మీపేరు వ్రాయకుండా కళాశాలాధ్యక్షులవారికి, అనివ్రాశాను. మాప్రశ్న పరంపర, యధికారం పైననేగాని, వ్యక్తిపైగాదు. నేనూ వ్యక్తిగతంగా వ్రాయడంలేదు. విద్యార్థిలాగ వ్రాస్తున్నాను. విద్యార్థిబృందానికి నేను ప్రతినిధిగా వ్రాస్తున్నాను. మీరు వసతిగృహ వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడిన దాన్నిబట్టి నాకలంనన్నే మించిపోయింది. 'సలహాసంఘం' (Advisiory board)రాజీనామాలవిషయంలో, మీరుచెప్పినమాటలు కొంచెం విచారాన్ని కలుగజేశాయి. దానిలో కొన్ని అసత్యాలతో, మీప్రియమైన 'సత్యంవద' ను మట్టిపాలు చేశారు. రాజీనామాలను ఉపసంహరించు కొనడానికి మీరే కారకులని వప్పుకుంటూ, 'మేమెప్పుడైన, మీహక్కులకు వ్యతిరేకంగాగాని, స్వాతంత్ర్యానికి భంగం కలిగేటట్టుగాని చేశామా? అని అన్నారు. మీరు, విద్యార్థులు అలాటివేమీ చూపెట్టలేరన్నట్లుగా సవాలుచేశారు. ఆవాక్యాలు మీరు మాట్లాడేటప్పుడు వ్రాసుకున్నాను. ఆసవాలును నేనే అందుకుంటూ వ్రాస్తున్నాను. దానికితోడు ముందుగా హాస్టలులో జరిగే గూడుపుఠాణీని గురించిన నాప్రశ్నలకు జవాబు వ్రాస్తారా? హాస్టలు జవానులకు, విద్యార్థులకు చెప్పకుండా జీతాలను హెచ్చించి, విద్యార్థులనుండి వసూలుచేసినమాట నిజమేనా? ఫలహారానికి రానివిద్యార్థి, తమలోడి విద్యార్థికివ్వమని పురమాయించినా, అలా చేయకుండా దానికే డబ్బు వసూలుచేసినది నిజమేనా? సీటుఖర్చు పోయిన సంవత్సరం, నెలకు, విద్యార్థికి 0—2—6 అయినది. యీసంవత్సరం సగటున విద్యార్థికి, నెలకు మొదటి రోజుల్లో 0—3—0 అయినది. విద్యార్థుల 25 రోజులు యింటివద్ద సెలవులు గడపిన దసరా నెలలో, నెలకు విద్యార్థికి 0—6—0 ఎందుకయిందో సెలవిస్తారా? దానినిగురించి ప్రశ్నిస్తే, వార్డెనుగారేమి సమాధానమిచ్చారో విచారించండి: సెలవులకు, ఎవరియింటికి వాళ్ళువెళ్ళినా, హాస్టలులో 12 రోజులున్నందుకే, షుమారు 9—0—0 ఎందుకయిందో సెలవిస్తారా? నేయి మంచిదికావాలనీ, దానిని పడడానికి, 'సలహాసంఘం' అనుమతిపొంది వాడాలనీ ఏర్పాటుచేస్తే, 'సలహాసంఘం' యొక్క సలహా ఎప్పుడైనా తీసుకున్నారా? ఇలాటేం అవస్థ పడుతున్నామనీ, విద్యార్థులు వార్డెనుగారికి మొరపెట్టుకుంటే 'గుమాస్తాయొక్క అవస్థను విచారించండి' అని అన్నారట నిజమేనా? కొన్నిరోజులు, విద్యార్థులు వద్దని మొరపెట్టుకొన్నా పాడునెయ్యం వండితే విద్యార్థులఆరోగ్యం పాడయినమాట నిజమేనా? అదృష్టం? యివి చాలవూ? ఇంకాచూపెడ్తాను. ఇవన్నీ చూస్తుంటే గుండె బ్రద్దలవుతూంది. కాలేజీ అల్పాహార విందులకు, హాస్టలుకు సంబంధం ఏముందో తెలియడంలేదు. కాలేజీ అల్పాహార విందులకు, హాస్టలులో గ్లాసులు తీసుకునివెళ్తే, మా అవస్థ గ్రహించారా? అంత దౌర్జన్యం సహించవలసినదేనా? క్రిస్టమసు సెలవులకు అంతా వూరెళ్ళిపోయాము. ఏకొద్దిమందో ఉన్నారు. కాని యిదివరకులాగనే, ఆనెలకుగూడా ఎలక్ట్రిసిటీకి 1—4—0 వసూలు చేశారు. అంతా ఖర్చయిందా. సెలవుపెట్టి ఊరువెళ్ళినందుకు. హాస్టలులో రెమిషనుకు మీరువప్పుకుంటే. వార్డెనుగారు, తనకొక్కనికే సెలవుపెట్టక, మీకుగూడా సెలవు దరఖాస్తు నెందుకుపంపాలనని రెమిషనివ్వ నిరాకరించినమాటనిజమేనా? అతిథులను తీసికుని రావాలంటే 6 గంటల నోటీసివ్వాలని అన్నారట వార్డెనుగారు. మీ ఆంతరంగిక కార్యదర్శిగారు. నోటీసు లేకుండా ఎన్నిసార్లు అతిథులను హాస్టలుకు పంపారు లెఖ్ఖచెప్పుమన్నారా. హాస్టలుఫీజు విద్యార్థులు ఆలస్యంగా చెల్లిస్తే జరిమానా వేస్తారు. ఉపాధ్యాయులవద్ద జరిమానా చెల్లించకపోవడానికి కారణంఏమిటి? వార్డెనుగారు రోజూ పాదరక్షలతో భోజనశాలలోకివచ్చి భోజనమాచరిస్తున్నారు. మామిత్రుడు, దానినష్టమేమిటా అడిగితే నాయిష్టము. That is my will అని జవాబు చెప్పారట. దాన్నేమంటారు? ఎవరో వంటవానిని హాస్టలుకిచ్చి, హాస్టలులో బాగావంట చేశేవానిని, ఏదోస్థలాల్ని చూడబోతూ, తమతోబాటు, తీసికొని వెళ్ళారట. ఏఅధికారంతోనో శెలవిస్తారా? ఇన్ని కారణాలున్నాయి. పైకిచాలా చిన్నవిలా గుండవచ్చు. అన్నీకలిపితే హాస్టలువిద్యార్థులు బానిసలేనామీకు? ఆవిద్యార్థిని, రాజీనామా లుపసంహరించుకోమని చెప్పవచ్చినపుడు, మీరు Mad cap అని అన్నారట. విద్యార్థుల కాత్మగౌరవముంటుందనీ, వారూ మానవులేననీ, మీరు గ్రహించలేరూ? హాస్టలులెఖ్ఖలు చూడ్డానికి, పుస్తకాలు తెమ్మని వార్డెనువద్దకు పంపినందుకు మీరు every loafer knows that vice chancellor visited this place అని అన్నారట. వైస్‌ఛాన్సలరుగారువస్తే లెఖ్ఖలపుస్తకాలు పంపటానికి గూడా అవకాశంలేకుండా పనిచేస్తున్నారా? ప్రతిలోఫరుకు, వారువచ్చారనితెలిస్తే, తెలియనట్లు వీళ్ల ప్రవర్తించారనీ, వీరు లోఫర్సుకంటే హీనమయినవాళ్ళనే నామీవుద్దేశ్యం? యీభాషనేమని పిలుస్తారో శెలవిస్తారా? సలహాసంఘం అంటే మీఉద్దేశం ఏమిటి? వచ్చిన గొప్ప గౌరవోద్యోగులకా పేరుచూపెట్టి మీన్యాయ చతురతను వెల్లడించ దలచుకున్నారా? లేక నిజంగా సలహాలను తీసికొన దలచుకున్నారా? వార్షికోత్సవానికి మద్దూరి అన్నపూర్ణయ్యగారు మా కధ్యక్షులుగావాలని విద్యార్థులేకగ్రీవంగా తమకోరికను వెలిబుచ్చారు. ఎవరైనా దానికి వ్యతిరేకంగా చేతులెత్తారో గుండెలపై చేతులువేసికుని చెప్పగలరా? అట్టికోరికను, వక్కకలం గీటుతో త్రోసిపుచ్చినమాట నిజమేనా? ఎవరిని పీఠం ఎక్కించవదలచారు. కలెక్టరుగారినా గవర్నరుగారినా? ఇదివారి స్వాతంత్ర్యానికి భంగంకాదా? వారిహక్కులకు భంగంకాదా? వార్షికోత్సవ సందర్భంలో చేసినసవాలుకు యిది జవాబవుతుందనుకుంటాను సలహాసంఘం సభ్యుల రాజీనామా సందర్భంలో వారిని రాజీనామాల నుపసంహరించుకోవాలని, లేనిచో....అనీ అన్నారట. ఎంతవరకు సత్యం? క్షమించండి. ఇతర పట్టణాలలో మనవిద్యార్థులంటే, 20 వ శతాబ్దపు విద్యార్థులను కొనడంలేదు. ఎవరో బానిసలనీ, యిది బానిసల తయారుచేసే యంత్రమనీ అనుకుంటున్నారు. ఆ అపనింద తొలగిపోయే విధమెలాగో తెలియడంలేదు. ఇదంతా హాస్టలుకు సంబంధించిన వరకు, విద్యార్థినీ సోదరీమణులు, తాముగూడా విద్యార్థులతోపాటు ఫోటోలో కూర్చుంటామని కబురంపితే మీరు నిరాకరించారు. జ్ఞాపకముందా. అప్పుడే కాలేదు. యీసారి కాలేజీవిషయం జ్ఞాపకం చేస్తాను. ప్రస్తుత మిప్పటికి సెలవు. మళ్ళ కలుసుకుంటాను.

ఒక విద్యార్థి.

రాజమండ్రి జిల్లాబోర్డు

1931 వ సం॥న బై యిండియన్ స్టోర్సు స్థాపింపబడినది. దీనికి శ్రీయుత ఆంధ్రభీష్మ న్యాపతిసుబ్బారావుపంతులుగారు అధ్యక్షులు. శ్రీ పొలిశె పాపయ్యగారు, వీరఘంటల లక్ష్మీనరసింహంగారు కార్యదర్శులు. శ్రీయుత వెన్నేటి సత్యన్నారాయణగారు, యిటుూరి నాగభూషణంగారు, తలారి గోపాలరావునాయుడుగారు, ముత్తంగి జగ్గారావుగారు, నాశం జగ్గారావుగారు, చిత్రపు సుబ్బారావుగారు మెంబర్లై యున్నారు. గోదావరి పుష్కరములో జరుపబడిన స్వదేశి ఎగ్జిబిషన్‌లో మిగిలిన లాభములవల్ల ఈ స్టోర్సు స్థాపించబడినవి. లాభ నష్టముల కోర్చి స్వదేశీ ప్రోత్సాహమునే ముఖ్యఆదర్శముగా నెంచి నడుపబడుచున్నవి.

రాజమండ్రి జిల్లాబోర్డు కాంగ్రెసు అధ్యక్షత క్రిందనున్నది. బ్ర.శ్రీ. పడింపల్లి సుబ్బరాజుగారు అధ్యక్షులు. M. L. C. గారు. సంవత్సరమునకు 1938—1939 స్టేషనరీ మెటీరియల్సు ఈజిల్లాబోర్డు కొరకు మేము కొటేషను పంపించినాము. అధ్యక్షులు మెజారిటీ కాంగ్రెసువారై యుండుటవల్లను, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించవలసిన బాధ్యతగలవారగుటవల్లను, బై యిండియన్‌వారు పెట్టినటెండరును అంగీకరించెదరని నమ్మితిమి. కాని ఈ జిల్లాయందు కాంగ్రెసు అభిమానము తగ్గి విదేశీ వస్తువులను సప్లయి చేయువారు ఉన్నప్పటికిన్ని వార్లకు కూడ ఇవ్వక సప్పయిగోదావరి జిల్లాకు చెందిన జస్టిసు పార్టీ కంట్రాక్టరుకు ఇచ్చిరి.

కాంగ్రెసు పార్లమెంటరీ ప్రోగ్రాము అవలంబించుట దేనిని బట్టి ఎవరికి లాభమో తెలియకున్నది. స్వదేశీ వస్తువులు, విదేశీ వస్తువులకంటె (సాధారణముగా జపాను) ప్రియమని అందరకు తెలిసిన విషయమే. ఆ యెక్కువ ఖరీదయందు ఎక్కువ నమ్మికయున్నదనియును ఖరీదు ఎక్కువైనప్పటికిని కొని ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి భారతీయునియందును యున్నదనియును కాంగ్రెసువారలు వేదికలపై వెల్లడిచేసియున్నారు, చేయుచున్నారు. క్రియారూపమున కాన్పించదు. బాధ్యత వహించిన వెంటనే ఆ విధి తప్పిపోవునా? యిందులకేనా కాంగ్రెసు పార్లమెంటరీ ప్రోగ్రాము. సామాన్య కాంగ్రెసు వాదులైనటువంటి మాకు ఈ రాజనీతి తెలియకున్నది.

(మిగతా 10 వ పేజీలో)

స్త్రీ స్వాతంత్ర్యం

లే...

పొట్లూరి

వసుమతీదేవి

మన దేశం మన సమాజం బాగుపడదు

నేను మన ...లో స్త్రీలు అనుభవించే కష్టాలను ... వ్యక్తి స్వాతంత్ర్యం గోరే వారి కెవరికయినా ... పోవలసిందే. స్త్రీకి కేవలము వంటియింటితో ... యితర ప్రపంచంతోనూ సంబంధము ... స్త్రీలకు కూడ పురుషులతో పాటు ...మైన హృదయము ఉన్నదనిమైన గుర్తించరు. యే స్త్రీ యైన ధైర్యముచేసి ముందుకు వచ్చిన వెంటనే అపవాద పిశాచాలు ఆవరించి బంధించి వేస్తాయి. అందువల్ల ముందుకు రావడానికే జంకుతారు. ఒకవేళ యే పురుషు డయినా స్త్రీ స్వాతంత్ర్యము కావాలన్నాడా ప్రక్కనున్న పెద్దవాళ్ళు వెంటనే ముక్కు పట్టుకుంటారు. యేదేవో యాకలువు పెడతారు నీతులు.

ఇక చదువు కుంటున్నామని విర్రవీగే విద్యార్థిలోకాన్ని చూద్దాము. యెవరో కొందరు బాలికలు ఉత్సాహము కొద్దీ యే హైస్కూలులోనో ప్రవేశించుతారు. యిక అక్కడ అవస్థ వాళ్ళకే తెలియాలిగాని వ్రాయ నలవిగాదు. క్లాసులో సహాధ్యాయి అని ప్రక్కవానిలో మాట్లాడడానికేవీల్లేదు. కర్మంచాలక యెవరితోనైనా మాట్లాడిందా వారిరువురికి.... యిక మాట్లాడడానికి తలయెత్తుకు తిరగడానికి వీల్లేసన్ని పన్నాగాలు పన్ని హేళనచేయడం గోడల మీద యేవేవో వ్రాయడం. యిటువంటి అసభ్యపు పనులన్నీ చేస్తావుంటారు. ఈ మాదిరిగా విద్యార్థులంతా చేస్తారని కాదు. సామాన్యంగా జరిగే పరిస్థితులు మాత్రం యిట్లావుంటవి. ఈ పరిస్థితులలో ఆ అమ్మాయి యెంత వుత్సాహంగా పాఠాలు వింటుందో, యెంత జ్ఞానం సంపాదించుకుంటుందో, యెంతవరకు వృద్ధిలోకి రావడానికి అవకాశాలున్నవో, బాగా ఆలోచించండి. ఈ అవస్థలన్నీ దాటి ధైర్యంగా నిగ్రహంగా పైకి వచ్చినా తరువాత పరిస్థితులు మరీ విపరీతంగా వింతగా వుంటవి. ఫలానా అమ్మాయికి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారట, చేసుకోబోయే వాడొచ్చి వండి పెట్టాలి కాబోలు. అంటూ బజార్లలో మహోపన్యాసాలిస్తా వుంటారు కొందరు మహానుభావులు.

ఇక స్త్రీకి సంఘంలో వున్న ప్రాతినిధ్యాన్ని చూద్దామా అంటే సున్నాకి సున్నా. వివాహమయింది మొదలు యంత్రంలా ప్రవర్తించాల్సిందే! వరుని సంపాదించుకొనే విషయంలో కూడా యెటువంటి స్వాతంత్ర్యమూ లేదు. యిష్టమయ్యేది కష్టమయ్యేది యెవరయినా నరే మాట్లాడకూడదు: అన్నిటికీ సహించి సహస్రనామ పూజలు సల్పాల్సిందేనట!

మరొకవిషయం. పురుషునికి తొంబది వత్సరాలు నిండి కూర్చుని లేవలేని స్థితిలోవున్నా పెండ్లికావాలి. ఒకటి రెండు కాదు ఎన్నిసార్లయినా. వారికి జన్మహక్కు. మారుమాట్లాడడానికి వీల్లేదు. స్త్రీ విషయంలో అటాకాదు. జీవితమంతా జీవచ్ఛవంల్లా కాలం గడపాల్సిందే. బాల్యములో భర్తపోయినప్పటికి జీవితమంతా అడివిలోకాచిన వెన్నెలవలెవ్యర్థం. తండ్రి ...ం బది వత్సరాలు నిండినా ఎన్నో వివాహానికైనా తయారు. చిత్ర విషయంలో ఆట్లాకాదు. కృశించి నశించాల్సిందే! పైవిషయాలన్నీ వ్యభిచారానికి సోపానాలన్నమాట మరువవద్దు.

స్త్రీయనగా ఇక జడముకాదు. పురుషునివలెనే సచేతనము. పురుషునికేరీతి స్నేహితులు బంధువర్గమూ వున్నవో స్త్రీకిని అట్లే. అట్టితరి పురుషునివలనే స్వేచ్ఛ ననుభవింపకుండుట కేమయినా యంత్రములా? మానవులుకారా? అనే విషయమే తలంపరు.

నిజంగా మనదేశము యింత అధోగతిలో వున్నదంటే స్త్రీ స్వాతంత్ర్యము లేకపోవడం; విద్యావిహీనత రెండే ప్రబల కారణాలు. పైన చెప్పిన విధంగా దేశములో పరిస్థితు లున్నంతకాలం మనం అధోగతిలో వుండవలసిందే.

నేను అన్నివిషయాలలో ప్రపంచానికి ఆదర్శప్రాయమైన రష్యాలో స్త్రీలకున్న స్థానాన్ని చూస్తే మన దేశీయులంతా తల వంచుకోవాల్సిందే. యేపనిలో చూచినా అంటే పురుషుడొనర్చగల యేపనినైనా మేమూ చేస్తామని గుండె చరిచి మరీ చెప్పుచున్నారు. అబలలనే మాటనే నిర్మూలింప చేశారు. అక్కడ వ్యభిచారమనేదే లేదు.

పైన చెప్పిన పరిస్థితులన్నీ పోయి స్త్రీలు, మన దేశం, ఉన్నత స్థితిలోకి రావాలంటే సంఘంలో నూతన చైతన్యం అంటే గొప్ప విప్లవం జరగా లన్నమాట.

మీ అర్ధాంగు లనుకునే స్త్రీలకే స్వాతంత్ర్య మీయుట లేదంటే యేమయినా అర్థమున్నదా? మీచేతుల లోవున్న— అంటే ప్రస్తుతం ఉన్న—అధికారాన్ని దుర్వినియోగ పరుస్తున్నారంటే యెట్లుండునో ఆలోచించండి. మనము బ్రిటిషువారిని స్వాతంత్ర్య మీయవలసినదిగా యెంతకాలము నుండియో కోరుచున్నప్పటికీ వారివ్వక పోవడంలో యేమయినా తప్పున్నదా? మీరు ఈకొద్దిపాటి త్యాగాన్నయినా చేయలేకపోతే బ్రిటిషువారు ఈసువిశాల భారతదేశానెట్లా విడిచి వెళ్ళగలుగుతారో ఆలోచించండి.

సోదరులారా! మనదేశం మనమూ బాగుండాలంటే వృద్ధిలోకి రావాలంటే వెంటనే మీ స్త్రీలకు స్వాతంత్ర్యమీయండి! అందరికీ నచ్చచెప్పండి!! సాతంత్ర్యప్రియులయితే ముందుకు రండి! సంఘాన్ని మరమ్మతు చెయ్యండి! ఇదేమీకు స్వాగతం!

జిల్లా కాంగ్రెసు ఎన్నికలలో సోషలిస్టుల కర్తవ్యం

జరిగిపోయిన రాష్ట్రకాంగ్రెసుకమిటీ ఎన్నికలసమయాన అభ్యర్థులుగా నిలబడిన సోషలిస్టులు జిల్లాలో యెచ్చటను కొంచెమైనను రాజకీయ ప్రచారమును జరుపలేదని స్పష్టపడుచున్నది. కాంగ్రెసు నిర్మాణం ప్రస్తుతం యెలాఉంటున్నదో కాంగ్రెసు తీర్మానాలు ఎలాంటివో, ఆ తీర్మానాల ప్రచారం నాయకులైన వారు వ్యాపింపచేస్తున్నారా లేదా, సంస్థానాలు, యుద్ధం, ఫెడరేషన్ మొదలగు విషయాలమీద వారి వైఖరి ఎలాంటిదో— యీ విషయాలనన్నిటిని మన మిత్రులు ప్రజలయొద్ద ప్రచారం చేసియుండలేదు. మనవారు నిలబడ్డ ఏ నియోజకవర్గంలో కాని, కరపత్రాలు లేవు. సభలంతకంటెలేవు. కాంగ్రెస్‌లోకిపోయి మనం సాగించపోయే కార్యక్రమమేమిటో ప్రజలకే మాత్రం తెలియబర్చలేదు. పోటీ చేయలేనిచోట్ల మనఅభ్యర్థులు గపచిప్‌గా ఉపసంహరించుకొన్నారు. ఉపసంహరించుకోకుండా నిలబడిన వారు కరపత్రాలద్వారా బహిరంగ సభలద్వారా చేయాలసిన రాజకీయ ప్రచారాన్ని పూర్తిగా మర్చిపోయి యేదో విధంగా గెలవాలనే విషయాన్ని ప్రధానంగా పట్టుకొని వ్యక్తిగతంగా ఓటర్లనుగాని, కొంతమంది ఓటర్లకు నాయకులైన పెద్దమనుష్యులను గాని ఆశ్రయించటం మొదలుపెట్టారు. ఇది ప్రజాఉద్యమాన్ని ఏమాత్రం పెంపొందించే పద్ధతి కాదు. ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని వృద్ధిచేసే ఉపాయం కాదు. యీ సంకుచిత మార్గాన్ని అవలంబించటంవల్ల, మనలను పోటీచేయుచున్న రియాక్షనరీ ప్రత్యర్థులు ప్రజలలో వ్యాపింపచేసే దురభిమానాలను, తమ యొక్క వెనుకబడిన రాజకీయోద్యమానికి సంబంధించని సంకుచిత భావాలను తుదముట్టించలేము. కనుక ప్రజలు రాజకీయచైతన్యాన్ని పొంది తమను పట్టుకొని బాధిస్తున్న మితవాదుల, ఆపర్చ్యూనిస్టుల, రియాక్షనరీల పలుకుబడిని, నికృష్టభావాలను పోగొట్టుకొని పోరాటంలో నిలబడేటట్లు చేయాలంటే తీరని ప్రచారం అవసరం. ఆ ప్రచారానికి పూర్తిగా అవకాశాన్ని యిచ్చేది యీ ఎన్నికలు. అటువంటి ఎన్నికలను మనము రాజకీయ ప్రచారానికి యేమాత్రం ఉపయోగించుకోకుండా వ్యవహరిస్తే, ఉద్యమం యొక్క పెంపుకుతోడ్పడినవారము కాము. ఉద్యమాన్ని తీవ్రం కావించి పెంపు చేసే పూర్తిబాధ్యత సోషలిస్టులమీద యితర తీవ్రవాదులమీద పూర్తిగా ఆధారపడియున్నది. అటువంటి బాధ్యతను విస్మరించి, ప్రచారంపద్ధతులను మానేసుకొని మితవాదులు, రియాక్షనరీలు అవలంబించే సంకుచిత మార్గాలను అవలంబిస్తే యేవిధంగా మనం వారినుంచి భేదిస్తాం? అటువంటి మార్గాలను మనం వెంబడిస్తే తిరోభకాలు యివ్వాలసి ఉంటుంది. కింద రాష్ట్రఎన్నికలలో ప్రచారపద్ధతులను మానివేసుకుని, ప్రతి ఓటరుని కలుసుకోటంతోనే సంతృప్తిపడి ఊరుకొన్నారు. ఆ పద్ధతి ప్రజలను అజ్ఞానంలో ఉంచుతుందే కాని మేల్కొల్పలేదు. రాబోయ్యే జిల్లాకాంగ్రెసుకమిటీ ఎన్నికలలో, తిరిగీ ఆపద్ధతులనే ప్రవర్తింపరాదు. ఓడిపోతామనే నిరుత్సాహంతోటి ఉపసంహరించుకోటంగాని యేదో విధంగా గెల్చుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రజాఉద్యమానికి తోడ్పడనిపద్ధతులను [illegible] ప్రచారాన్ని మానుకోటంగాని చేయగూడదు. జిల్లాకాంగ్రెసు ఎన్నికలలో పార్టీసభ్యులు, [illegible] తీవ్రవాదులు, వారి తరఫున పనిచేయుపార్టీ సభ్యులేమి, యితరులేమి, యీదిగువ కార్యక్రమప్రకారం కాంగ్రెస్సును తీవ్రపర్చుటకు పని చేస్తామన ప్రచారం గావించాలి.

(1) బ్రిటిషుప్రభుత్వం తోటి ఎట్టి సంబంధం లేని అవిచ్ఛిన్నమగు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడాలి.

(2) ప్రజాపోరాటంద్వారా బానిసరాజ్యాంగాన్ని, ఫెడరేషన్‌ను భగ్నం కావించి, మైనారిటీ చెల్లిన ఆడవారు, మగవారు అందరు కలసి రహస్యంగా ప్రత్యక్షంగా యెన్నుకోబడు కాన్‌స్టిట్యుయంటు యెసెంబ్లీని సమావేశపర్చి ప్రజామోదమగు రాజ్యాంగాన్ని యేర్పాటు చేయాలి.

(3) రాజకీయ ఖైదీలందరిని, యే రాజకీయసిద్ధాంతవిభేదము చూపకుండానే విడుదల చేయాలి.

(4) నిర్బంధ శాసనాలను, కార్మికులకు, రైతులకు వ్యతిరేకమైన చట్టాల నన్నిటిని రద్దు గావించాలి

(5) వాక్కు, సభా, పత్రిక, సంఘ స్వాతంత్ర్యముండాలి.

(6) సమ్మె పికటింగు చేసుకొనేందుకు హక్కుండాలి.

(7) కార్మికులకు రోజుకు 8 గంటలు పని, ఆదివారంనాడు శెలవు.

(8) కార్మికులకు నెలకు రు 30/— గ్రామాలలోని వ్యవసాయ కూలీలకు రు 15/— జీతములను నిర్ణయించాలి

(9) నిరుద్యోగభృతి, నష్టపరిహారం, ఆడవారికి ప్రసూతిభృతి, వార్ధక్యభృతులు గవర్నమెంటు ఖర్చుమీద గాని, యజమానుల ఖర్చుమీద గాని ఉండాలి.

(10) పనివారిని పనిలోనుంచి తీసివేయకూడదు. జుల్మానా ఋండగూడదు. బాధించగూడదు.

(11) రైతులయొక్క ఆదాయాన్ని పట్టి పన్ను విధించబడాలి. రు 250/—లోపు ఆదాయం వచ్చువారికి శిస్తులేకుండా, ఆపైన ఆదాయం వచ్చువారికి వృద్ధిక్రమానుసారంగా శిస్తు ఉండాలి.

(12) జమీందారీలలోకూడా యిదే శిస్తు విధానం ఉండాలి.

(13) సంస్థానాలలోని ప్రజలకు సంపూర్ణమైన ప్రజాతంత్ర హక్కు లుండాలి. ప్రతినిధులను ప్రజలే యెన్నుకోవాలి.

(14) వడ్డీ 6 [illegible] అంతకంటె ఎక్కువ వడ్డీరేటుకు ఋణము [illegible] శిక్షించాలి.

(15) బ్రిటిషు [illegible] జాతీయ సైన్యమును తయారు [illegible] పట్టు అధికారము అంద[illegible]

(16) కాంగ్రెసును [illegible].

(17) సామ్రాజ్య వ్యతి[illegible]టికి కాంగ్రెసులో సంఘపారితని[illegible]

మనపార్టీ సభ్యులు వివ[illegible] సుకోటానికి పాలకొల్లులో జరిగిన [illegible] లోని తీర్మానములలో 19 వ తీర్మాన[illegible] కాంగ్రెసు ఎన్నికలు" అను దానిని చూ[illegible] కాశము చిక్కినపుడల్లా సామ్రాజ్య వ్యతిరేక [illegible] తీవ్రం కావటానికి యీ కార్యక్రమాన్నే ప్ర[illegible] తీవ్రప్రచారం కావిస్తుండాలి. దీని ఫలితంగా [illegible] అభివృద్ధిచెందే చైతన్యంద్వారా కాంగ్రెసు కార్యక్రమం కూడా యీకార్యక్రమమే సంపూర్తిగా అయేటట్లు పార్టీ సభ్యులైన మనము కాంగ్రెసు లోపల వెలుపల తీవ్ర కృషి చేయాలి.

తెనాలి
2-3-38

పోలేపెద్ది నరసింహామూర్తి
కార్యదర్శి
గుంటూరు జిల్లాకాంగ్రెస్
సోషలిస్టుపార్టీ

పి. డబ్లు డి. వర్కుషాపు, వర్కర్సు యూనియన్

బెజవాడ పి. డబ్లు. డి. వర్కుషాపు[illegible] చున్న కార్మికులలో యిద్దరిని [illegible] నారు. వారిని తీసివేయుట[illegible] కూడా యివ్వలేదు. [illegible] తగ్గినది. ఇట్టి పరిస్థితు[illegible] కష్టము[illegible] తొలగించుకొనేందుకు [illegible] గుర్తించినారు. 9-2-38 తే[illegible] పి. డబ్లు. డి. వర్కుషాపు సభ జరిగినది. [illegible] పని జేయుకార్మికులంతా హాజరైనారు. [illegible] వెంకటేశ్వర్లుగారు యూనియన్ యొక్క అవశ్యకతనుగూర్చియు, పనివారల కష్టములు తొలగించుకొనేందుకు యూనియన్‌ద్వారా సక్రమమైన హక్కుల ప్రయత్నించవలసినదిగా కోరిరి. తరువాత యూనియన్ ప్రణాళికను చదివి సమగ్రముగా చెప్పిరి. అచ్చట హాజరైన వారంతా యూనియన్ ఏర్పాటుచేసుకొని సభ్యులుగా జేరుటకు తీర్మానించుకొనిరి.

11-2-38 ని మరల పనివారల సభ జరిగినది. ఆ సభకు జయరామ ప్రసాదుగారు అధ్యక్షత వహించిరి. కే. యల్. నరసింహంగారు యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు జేయవలసిన పనినిగూర్చి చెప్పిరి. పనివారల హక్కులకొరకు సక్రమముగా ఆందోళన జేసి సంఘమును బలపరచుకొనవలసినదిగా జెప్పిరి. తరువాత యూనియన్ కార్యనిర్వాహకవర్గము ఎన్నికలు జరిగినవి. జయరామ ప్రసాదుగారు అధ్యక్షులుగాను, కే. వెంకటస్వామిగారు ఫిట్టరు, కార్యదర్శిగాను, 11 మంది కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకొనిరి. ఇప్పుడు యూనియన్‌లో అందరు సభ్యులుగా చేరినట్లు తెలియుచున్నది.

లోకల్‌ఫండు వర్కుషాపు పనివారల కష్టాలు.

బెజవాడకు రెండుమైళ్ళ దూరములో మాచారం అనే గ్రామంలో లోకల్‌ఫండు వర్కుషాపు వున్నది. అచ్చట రోడ్లు బాగుజేసేందుకు వున్న యింజనులలో పనిజేసే క్లీనర్లు, డ్రైవర్లు, కమ్మర్లు, గ్యాంగువారు గలరు. అందులో 28 మంది టెంపరరీ సర్వీసులో వున్నారు. వారు 5 సంవత్సరములనుంచి అచ్చట పని జేయుచున్నారు. గ్యాంగుమేస్త్రీగారు 15 సంవత్సరములనుంచి పని జేయుచున్నారు. వారికి 3 నెలలకుకూడా జీతాలు యివ్వరు. సంవత్సరమునకు ఒక నెల రెండునెలలు పని జేసినప్పటికీ వారికి స్వల్ప జీతాలు ఆ స్వల్పజీతాలుకూడా నెల నెలకు సక్రమముగా యివ్వరు. యీవిధంగా యివ్వటంలేదని అడిగిన పనిలోనుంచి తీసివేయుదురేమోనని భయపడుచున్నారు. బెజవాడకు కార్మికశాఖామంత్రి గిరిగారు వచ్చినపుడు వారి కష్టములు విన్నవించుకొన్నారు. వారు సంఘము ఏర్పరుచుకొని వారితరఫున కే. యల్ నరసింహంగారు గిరిగారికి విన్నవించారు. కాని వారు యింతవరకు వారి కష్టాలు తీర్చినారు కాదు.

[illegible] ప్రతి 9 మంది పని జేయుచున్న [illegible]నకు వర్తించునట్లు జేయవలసిన బాధ్యత [illegible] మంత్రులపైన, కార్మిక శాఖామంత్రి గిరి [illegible]ది. వారికి పేమెంటు అవ్ వేజసు [illegible] వర్తించేటట్లు చేసి, ప్రతి నెల 7 వ తేదీ[illegible] నట్లు వెంటనే కాంగ్రెసు మంత్రులు చేయవలసి యున్నది.

బెజవాడ. (ఒక విలేఖరి)

బందరుహిందూకళాశాల సమ్మె.

ఫిబ్రవరి 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు చాల పట్టుదలతో ఉత్సాహంతో హిందూకాలేజి విద్యార్థులు తమ కోర్కెలు నెరవేరు వరకు సమ్మెను సాగించిరి. డి. యస్. పి. గారు, డిప్యూటీ కలెక్టరుగారు సమ్మెను పరిష్కరింప పూనుకొని ఉభయుల మధ్య రాజీ చేసిరి. విద్యార్థుల కోర్కెలన్నియు అంగీకరించబడెను. సమ్మెను ముగింపుచేసి విద్యార్థులు కాలేజీని ప్రవేశించిరి. కాలేజీలో విద్యార్థులు ప్రవేశించుటకు ముందు విద్యార్థుల బహిరంగ సభ జరిగెను. సభలో సమ్మె సంఘమువారు సమ్మెను ముగింపజేయుచూ సమ్మె జయప్రదముగుటకు ఇతర కాలేజీ హైస్కూళ్ళ తోడ్పడిన విద్యార్థి సోదరులను, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘము, కృష్ణాజిల్లా విద్యార్థి సంఘములను, తదితరులను, పురజనులను, సానుభూతి సమ్మెలు సాగించిన విద్యార్థి సంఘములను అభినందించుచూ ఉపన్యసించిరి.

ప్రిన్సిపాలుగారు అనుమతించిన కోర్కెలు.

(1) మేగ్జయిను కొరకు తీసికొనబడిన డబ్బు తిరిగి యివ్వబడుట,

(2) యూనియన్లలో పాల్గొన్న వారిపై ఎట్టి చర్య తీసికోబడదు.

(3) ఆధునిక పత్రికలు (నవశక్తి, ప్రజాబంధు, వాహినీ న్యూఏజ్, స్టూడెంట్ మొదలయిన పత్రికలు)విచారించి తెప్పించబడును.

(4) గేమ్సు కమిటీలో విద్యార్థుల ప్రతినిధు లిద్దరు, ఫిజికల్ డైరెక్టరు, ప్రిన్సిపాలు, స్టాఫ్ లోనివారు ఒకరు కలిసి ఆదాయ వ్యయముల్లను సరిచూచుట.

(5) యూనివర్సిటీ రూల్సు ననుసరించి కాలేజి విద్యార్థిసంఘము యొక్క ఆదాయ వ్యయములను చూచుటకు విద్యార్థుల ప్రతినిధుల కధికారమీయబడును.

(6) సైకిలు షెడ్డు వీలైనంత త్వరలో ఏర్పరుపబడును.

(7) సీనియరు క్లాసు విద్యార్థు లందరు పరీక్షకు పంపబడుదురు.

(8) లోగడ విధించిన కలెక్టివు జరిమానాలు తిరిగి ఇచ్చివేయబడును.

(9) మంచినీళ్ళ సదుపాయము వీలైనంత సరిచేయబడును.

(10) కాషన్ మనీ సీనియరు విద్యార్థులకు కాలేజీ వర్కింగు ఆఖరు రోజున గాని, లోపుగా గాని ఇచ్చివేయ బడును.

(11) సమ్మెలో పాల్గొనిన విద్యార్థులపై ఎట్టి చర్య తీసికోబడదు.

(12) అటెండెన్సు చాలని వారికి వర్కింగు రోజులు ఎక్కువ చేయబడును.

(ఒక విలేఖరి)

ఆంధ్రరాష్ట్రరైతుదండు.

నెల్లూరు జిల్లా

ప్రోగ్రాము.

మార్చి 2 తేది ఉదయం శిద్దనకొండూరు
„ సాయంత్రం సోమవరప్పాడు.
3 తేది ఉదయం శ్యామదల
„ సాయంత్రం భోగోలు
4 తేది „ అల్లూరు
5 తేది ఉదయం తలమంచి
„ సాయంత్రం గండవరం
6 తేది ఉదయం యల్లాయిపాలెం
„ సాయంత్రం బుచ్చిరెడ్డిపాలెం
7 తేది ఉదయం దామరమడుగు
„ సాయంత్రం కోవూరు
8 తేది ఉదయం కనుపర్తిపాడు
„ సాయంత్రం నెల్లూరు
9 తేది ఉదయం ఇందుకూరుపేట
„ సాయంత్రం మైపాడు

ప్రతి గ్రామములోకూడా భోజనాలకుముందే సభలు జరుగును. చుట్టుప్రక్క గ్రామములనుండి వందలకొలది రైతులువచ్చి తమ కష్టాలను చెప్పకోవలెను.

దువ్వూరు బలరామిరెడ్డి,
జిల్లా కాంగ్రెసు కార్యదర్శి
బి. శంకరయ్య,
జిల్లా కా॥ సో॥ పార్టీ కార్యదర్శి.
రావి ఆదిశేషయ్య,
జిల్లా యువజన సంఘ కార్యదర్శి,
చీర్ల గురునాథం,
జిల్లా జమీన్‌రైతు సంఘ కార్యదర్శి.

గుంటూరు పట్టణ యువజన సంఘం.

ది 1937 డిశంబరు నెలాఖరువరకు గుంటూరు పట్టణ యువజన సంఘము యొక్క ఎకౌంటు:—

యువజన వారములకు వసూలు	17—0—0
సంఘముకు చందా	25—4—0
అమ్మకం	1—9—0
నెలవారి చందాలు	14—3—0
జమ మొత్తం	58—0—0
బిల్లుల దాఖలా ప్రింటింగు ఖర్చు	6—0—0
ఆఫీసు అద్దెకుగాను ఖర్చు	6—0—0
యువజన వారమునకు ఖర్చు	13—7—0
ఆఫీసుయొక్క ఖర్చు	4—5—0
కా॥ జయప్రకాశ్‌గారి రాకకు	3—4—0
ఖర్చు మొత్తం రు	33— —0
నిల్వ రు	25—0—0

సి. పి. సారథి,
సెక్రటరీ.
పట్టణ యువజన సంఘం,
గుంటూరు.

జ్యోతిష గ్రంథములు.

జైమిని సూత్రములు రు 1. జాతక రాజము రు 1. వాంఛానాదీయము అ 8 గౌతమ సంహిత అ 8.

ఈ నాలుగు గ్రంథములు తాళపత్రములనుంచి యెత్తి వ్రాసి తెలుగుతాత్పర్యసహితముగా అచ్చొత్తించియున్నాము. వలయువారికి వి. పి. గా పంపుదుము. నాలుగు పుస్తకములు ఒకేసారి తెప్పించుకొనువారికి రు 2-8-0 లుమాత్రమే. పోస్టుఖర్చులు వేరు.

జాతకము.

జనన సం॥ జనన కాల ఘడియగాని, ఉరము ఇత్తు వాయుకాలము వయస్సు గాని, రెండుఅరచేతిముద్రలు గాని పంపించినచో జాతకుని రూపలక్షణములు, ధనము, విద్య, కళత్రము, ఉద్యోగము మొదలగు 25 విషయములు వ్రాయుటకు రు 2-1-0; 1 సం॥ ఫలం రు 1-4-0. 5 ప్రశ్నలకు జవాబు వ్రాయుటకు 1-4-0

దైవజ్ఞ, కొంపెల్ల నరశింహాశాస్త్రి,
శాస్త్రీ జ్యోతిషాలయం, తుని తూర్పుగోదావరిజిల్లా.

అమృతాంజనం

అన్నినొప్పులకు దివ్యామృతం

మరబియ్యం తినడం?

మరణబాధ పడడం?

★ [illegible]

★ [illegible]

పుష్టికర ఆహారం ఆయుర్దాయాభివృద్ధికల్గించుతుంది. కాని మీరు తినే మిల్లుబియ్యంలో పుష్టికర పదార్థాలు [illegible] [illegible] [illegible] బియ్యం వాడాలి. [illegible] సంవత్సరముల నుంచి స్వయముగ [illegible] సప్లయి చేయుచున్నాము. [illegible] చేయుటకు [illegible] సాక్షి.

[illegible] సూర్యనారాయణమూర్తి అండ్ [illegible],

[illegible], రాజమండ్రి.

వేంకట్రామా అండు కో

మావద్ద సమస్త సంస్కృత, ఆంగ్ల, ఆంధ్ర హిందీగ్రంథములు, స్కూలు పుస్తకములు, నాటకములు, వైద్యగ్రంథములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కేటలాగు ఉచితముగ బంపెదము.

భగవద్గీత :— శ్రీశంకరభాష్యము. శ్రీకళ్యాణానంద భారతస్వాములవారి విపుల ఆంధ్ర టీకాతాత్పర్యములతో— 3—0—0

హెడ్డాఫీసు:— ఏలూరు; బ్రాంచీలు మద్రాసు, తెనాలి, బెజవాడ, పాలకొల్లు, సికిందరాబాదు, (నైజాము.)

వేంకట్రామ అండు కో

బ్రాంచి: రాజమండ్రి,

చలంచర్ల నారాయణమూర్తి

[illegible]

విషాంజనం

అన్ని [illegible], [illegible], కపుకు దెబ్బలకు, మూలవ్యాధులకు, [illegible], [illegible], నవరులకు, తేలు, [illegible] కాట్లకు, పంట్ల బాధలకు, [illegible] దివ్యామృతం.

★ [illegible]

★ [illegible]

★ [illegible]

[illegible] హారాయిల్సు, [illegible] ద్రవ్యములన్నియు [illegible].

[illegible], రాజమండ్రి.



మీరు

ఏల బాధపడెదరు?

★★★

మూలవ్యాధి కన్న భరింపరాని బాధ మరియొకటిలేదు. మీరు ఆ వ్యాధితో బాధపడుచున్న యెడల వీటో వాడి వెంటనే స్వస్థత పొందుడు. వీటో కొద్ది నిమిషాలలోనే బాధ తగ్గించును. ఎట్టి మొండి వ్యాధినైన ఆపరేషను లేకుండగనే నిర్మూలము చేయును.

★ అనేక డాక్టర్లచే మెప్పును పొందినది ★

ఒక అర్ధణా బిళ్ల పంపువారికి శాంపిల్ ఉచితముగా పంపబడును.

వివరములకు:

వీటో మాన్యుఫేక్చరింగ్ కంపెనీ, రాజమండ్రి.

వీటో ప్రతిచోట దొరకును



Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press and Edited and Published by M. Annapurnish } Rajahmundry.

END OF VOLUME